RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

# అన్వేషణనేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 138 | శనివారం 26 సెప్టెంబర్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00

2 లో..

### గంగమ్మ ఒడికి చేరిన

## ఖైరతాబాద్ మహా గణపయ్య

గంగమ్మ ఒడికి ఖైరతాబాద్ మహా గణపయ్య చేరుకున్నారు. హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ క్రేన్ నంబర్ – 4 దగ్గర పంచముఖ సంకట హర మహా గణపతిని నిమజ్జనం చేశారు. గణనాథుడికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం గంగమ్మ ఒడికి చేర్చారు. లంబోదరుడిని చూడటానికి భక్తులు భారీగా తరలివచ్చారు. భక్తుల రద్దీ నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్త జన సంద్రంగా ఆ ప్రాంతంమొత్తం మారింది.

# గుండారాజ్యం నుంచి గ్లోబల్ హబ్‌గా యూపీ



2 లో..

'2017కి ముందు రాష్ట్రంలో మాఫియా పాలన నడిచేది

'డబుల్ ఇంజిన్' ప్రభుత్వం వల్లే ఈ అద్భుత పరివర్తన

పాలనానుభవంతో కొత్త పాలసీలు

స్థానిక తయారీదారులకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు

కేంద్ర హోం మంత్రి అమిత్ షా

ఉత్తర్ ప్రదేశ్‌లో గతంలో రాజ్యమేలిన మాఫియాను భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం పూర్తిగా తుడిచిపెట్టేసిందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. ఇప్పుడు పరిశ్రమలు, పెట్టుబడులకు ఎంతో అనుకూలమైన వాతావరణాన్ని యోగీ సర్కారు సృష్టించిందని అమిత్ షా చెప్పారు. ఇవాళ (శుక్రవారం) నోయిడాలో నిర్వహించిన 'యుపీ ఇంటర్నేషనల్ ట్రేడ్ షో 2026' ప్రారంభోత్సవంలో అమిత్ షా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

### బ్యాంకుల సమ్మె

## నేపథ్యంలో సర్కారు నిర్ణయం

ప్రభుత్వ రంగ బ్యాంకుల ఉద్యోగుల మూడు రోజుల సమ్మె నేపథ్యంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. కేంద్రప్రభుత్వం తన ఉద్యోగులకు 2026 సెప్టెంబరు సంబంధించిన వేతనాలను ఐదు రోజులు ముందుగా, శుక్రవారమే(సెప్టెంబరు 25న) చెల్లించనుంది. ఉద్యోగులకు వేతనాలతోపాటు కేంద్ర ప్రభుత్వ పెన్షన్‌దారుల పింఛన్లు కూడా శుక్రవారమే వారివారి బ్యాంకు ఖాతాల్లో జమ కానున్నాయి. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్ని శాఖలు, విభాగాలను కేంద్రం ఇప్పటికే ఆదేశించింది.

2

### కేదార్‌నాథ్‌లో 5 నెలల్లోనే

## 50 టన్నుల చెత్త.. మూడేళ్ల కంటే ఇదే అధికం!

ప్రముఖ శైవక్షేత్రమైన కేదార్‌నాథ్‌లో పర్యాటకుల రద్దీతో రోజురోజుకూ చెత్తాచెదారం ఎక్కువైపోతోంది. యాత్రికుల రద్దీ ప్రభావం కారణంగా.. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు కేవలం ఐదు నెలల్లోనే సుమారు 50.30 మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోయింది. గత మూడేళ్లలో ఎన్నడూలేని విధంగా ఇంత భారీగా వ్యర్థాలు పేరుకుపోవడం ఆందోళన కలిగిస్తోంది.ఉత్తర్‌ప్రదేశ్‌లోని నొయిడాకు చెందిన అమిత్ గుప్తా అనే వ్యక్తి సమాచార హక్కు చట్టం(ఆర్‌టీఐ) కింద కోరిన వివరాల మేరకు కేదార్‌నాథ్ నగర్ పంచాయతీ కార్యాలయం ఇచ్చిన సమాధానంలో ఈ వివరాలు వెల్లడయ్యాయి.

2

### సాహితీ ఇన్‌ఫ్రా కేసులో ఎమ్మెల్యే

## అరికెపూడి గాంధీకి ఈడీ నోటీసులు

2

శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి ఈడీ అధికారులు ఈరోజు (శుక్రవారం) నోటీసులు జారీ చేశారు. సాహితీ ఇన్‌ఫ్రా మనీలాండరింగ్ కేసులో ఈ సమన్లు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ నెల 27వ తేదీన ఆయన విచారణకు రావాలని ఈ నోటీసులో తెలిపారు. రూ.2.1 కోట్ల లావాదేవీలపై ఆరా తీయనున్నారు. తెలంగాణ పోలీసులు నమో దు చేసిన ఆధారంగా ఈడీ అధికా రులు ఈ నోటీసులు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఫ్రీ లాంచ్ పేరుతో కొనుగోలుదారుల నుంచి నగదు వసూలు చేసినట్లు అరికెపూడి గాంధీపై ఆరోపణలు ఉన్నాయి.

2

## బాలాపూర్ లడ్డూ వేలం.. రూ.39 లక్షలకు ప్రణీత్ రెడ్డి సొంతం

### ఎండీఆర్ సెస్ కాదు, పన్ను కాదు,

## ప్రజలపై భారం లేదు: కేంద్ర మంత్రి నిర్మలాసీతారామన్

2

మరికొద్ది రోజుల్లో కొన్ని రకాల యూపీఐ లావాదేవీలపై ఎండీఆర్ చార్జీలు అమల్లోకి రానున్న నేపథ్యంలో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ తాజాగా కీలక ప్రకటన చేశారు. ఎండీఆర్ చార్జీ సెస్స్ లేదా పన్ను కాదని అన్నారు. కాబట్టి ప్రజలపై ఎలాంటి భారం ఉండదని స్పష్టం చేశారు. ప్రభుత్వానికి వచ్చే ఆదాయం కూడా ఏమీ లేదని చెప్పారు.చెల్లింపుల వ్యవస్థ నిర్మహణకు బలోపేతానికి ఎండీఆర్ చార్జీలు ఉపయోగిస్తారని వివరించారు.

## డీఎస్పీ భీమ్ రెడ్డి ఇంట్లో నోట్ల కట్టలు ఏసీబీ దూకుడు

### ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో భారీగా నగదు, బంగారం, ఆస్తుల పత్రాలు గుర్తింపు..

హైదరాబాద్‌లో డీఎస్పీ సంకిరెడ్డి భీమ్ రెడ్డిపై నమోదైన ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఏసీబీ అధికారులు దర్యాప్తును ముమ్మరం చేశారు.ఈ కేసులో భాగంగా డీఎస్పీ భీమ్ రెడ్డితో పాటు ఆయనకు సంబంధించిన వ్యక్తులు, అనుమానిత బినామీల నివాసాలు, ఆస్తులపై ఏసీబీ అధికారులు ఏకకాలంలో సోదాలు నిర్వహించారు.ఏసీబీ అధికారుల లెక్కల ప్రకారం సోదాల్లో భారీగా నగదు, బంగారం, వెండి, బ్యాంకు డిపాజిట్లు, భూములు--ఇళ్లకు సంబంధించిన ఆస్తి పత్రాలు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. డీఎస్పీ నివాసంలో సుమారు ?3.60 లక్షల నగదు

అనుమానిత బినామీ నివాసంలో సుమారు ?40 లక్షల నగదు సుమారు 2 కిలోల బంగారం

సుమారు 20 కిలోల వెండి సుమారు ?19.91 లక్షల బ్యాంకు డిపాజిట్లు తెలంగాణతో పాటు కర్ణాటకలోని పలు ఆస్తులకు సంబంధించిన పత్రాలు భూములు, ఇళ్లు, ఫ్లాట్లు, వాణిజ్య ఆస్తులకు సంబంధించిన డాక్యుమెంట్ల పరిశీలన

మొత్తం ఆస్తుల విలువపై ఏసీబీ అధికారులు సమగ్రంగా లెక్కలు వేస్తున్నారు.పలు ప్రాంతాల్లో జరిగిన సోదాల్లో లభించిన ఆస్తులు, నగదు, విలువైన వస్తువులను ఏసీబీ అధికారులు లెక్కించి కేసు దర్యాప్తులో భాగంగా నమోదు చేశారు. ఆస్తుల మార్కెట్ విలువ భారీగా ఉన్నట్లు ఏసీబీ దర్యాప్తులో వెల్లడైందిఅధికార పదవిని అడ్డుపెట్టుకుని అక్రమంగా ఆస్తులు కూడబెట్టారాబినామీల పేర్లపై ఉన్న ఆస్తుల వెనుక అసలు యజమానులు ఎవరు?లి ఏసీబీ లెక్కల్లో బయటపడిన మొత్తం ఆస్తుల విలువ ఎంత?లిఈ ప్రశ్నలకు సమాధానాలు దర్యాప్తు పూర్తయ్యే కొద్దీ మరింత స్పష్టమయ్యే అవకాశం ఉంది

### 24 గంటల్లో రాజీనామా

## చేయాలి.. లేదంటే దేశవ్యాప్త ఆందోళన.!

# గంగమ్మ ఒడికి చేరిన ఖైరతాబాద్ మహా గణపయ్య



**హైదరాబాద్,**

గంగమ్మ ఒడికి ఖైరతాబాద్ మహా గణపయ్య చేరుకున్నారు. హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ క్రేన్ నంబర్ – 4 దగ్గర పంచముఖ సంకట హర మహా గణపతిని నిమజ్జనం చేశారు. గణనాథుడికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం గంగమ్మ ఒడికి చేర్చారు. లంబోదరుడిని చూడటానికి భక్తులు భారీగా తరలివచ్చారు. భక్తుల రద్దీ నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్త జన సంద్రంగా ఆ ప్రాంతంమొత్తం మారింది. సెక్రటేరియట్ సౌత్ ఈస్ట్ మార్గంలో భక్తులు కిక్కిరిసి పోయారు.కాగా, అప్పర్ ట్యాంక్ బండ్‌పై అత్యంత కోలాహలంగా వినాయక విగ్రహాల నిమజ్జనోత్సవాలు కొనసాగుతున్నాయి. జంట నగరాల నుంచి భారీగా విగ్రహాలు తరలివస్తున్నాయి. 12 క్రేన్ల ద్వారా నిమజ్జనం ప్రక్రియ కొనసాగుతోంది. భద్రతకోసం పోలీస్ కంట్రోల్ రూం ద్వారా 58 సీసీటీవీ కెమెరాలతో పోలీసులు పటిష్ఠ నిఘా ఏర్పాటు చేశారు. ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం పూర్తి అయ్యేలా అప్పర్ ట్యాంక్ బండ్‌పై భారీగా పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు. ప్రతి క్రేన్ వద్ద ఒక ఎస్ఐ, ఐదుగురు పోలీస్ సిబ్బందితో పర్యవేక్షిస్తున్నారు. నిమజ్జన ప్రాంతాల్లో రంగంలోకి 25 క్రైమ్ టీమ్స్, 10 షీ టీమ్స్ బృందాలు విధులు నిర్వహిస్తున్నారు. ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు 479 విగ్రహాల నిమజ్జనం పూర్తి అయ్యాయని పోలీసులు పేర్కొన్నారు.

# గుండారాజ్యం నుంచి గ్లోబల్ హబ్‌గా యూపీ

## '2017కి ముందు రాష్ట్రంలో మాఫియా పాలన నడిచేది

## 'డబుల్ ఇంజిన్' ప్రభుత్వం వల్లే ఈ అద్భుత పరివర్తన

## పాలనానుభవంతో కొత్త పాలసీలు

## స్థానిక తయారీదారులకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు

## కేంద్ర హోం మంత్రి అమిత్ షా



**నోయిడా (ఉత్తర ప్రదేశ్),**

ఉత్తర్ ప్రదేశ్‌లో గతంలో రాజ్యమేలిన మాఫియాను భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం పూర్తిగా తుడిచిపెట్టేసిందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. ఇప్పుడు పరిశ్రమలు, పెట్టుబడులకు ఎంతో అనుకూలమైన వాతావరణాన్ని యోగి సర్కారు సృష్టించిందని అమిత్ షా చెప్పారు. ఇవాళ (శుక్రవారం) నోయిడాలో నిర్వహించిన 'యూపీ ఇంటర్నేషనల్ ట్రేడ్ షో 2026' ప్రారంభోత్సవంలో అమిత్ షా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా కేంద్ర హోంమంత్రి యూపీలో 2017కి ముందున్న పరిస్థితులను, యోగి ఆదిత్యనాథ్ ముఖ్యమంత్రి అయిన తర్వాత జరిగిన మార్పులను ప్రస్తావించారు.

**గుండారాజ్యం నుంచి శాంతిభద్రతల వైపు**

'2017కి ముందు రాష్ట్రంలో మాఫియా పాలన నడిచేది. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి యోగి ఆదిత్యనాథ్ సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత శాంతిభద్రతలను పునరుద్ధరించారు. రౌడీయిజం, మాఫియా మూలాలను ఉపేక్షించకుండా తొలగించడమే ఈరోజు రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు కారణం' అని అమిత్ షా తెలిపారు.'2013లో అప్పటి సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) ప్రభుత్వం పరిశ్రమలను ఆకర్షించడానికి ఒక ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్ ఏర్పాటు చేయాలనుకుంది. కానీ లఖ్‌నవూలో శాంతిభద్రతలు క్షీణించడంతో ఆ కార్యక్రమాన్ని ఢిల్లీకి తరలించాల్సి వచ్చింది. అధికారులు కూడా లఖ్‌నవూ వాతావరణం బాగోలేదని ఒప్పుకున్నారు. కానీ నేడు ఆ పరిస్థితి పూర్తిగా మారింది' అని అమిత్ షా వ్యాఖ్యానించారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రంలో యోగి ఆదిత్యనాథ్ నాయకత్వంలోని 'డబుల్ ఇంజిన్' ప్రభుత్వం వల్లే ఈ అద్భుత పరివర్తన సాధ్యమైందని అమిత్ షా కొనియాడారు. ఈ భద్రత, స్థిరత్వం వల్లే ఉత్తర్ ప్రదేశ్ ఈరోజు 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ వరుసగా మూడుసార్లు ప్రజల నమ్మకాన్ని గెలుచుకుని రాజకీయ స్థిరత్వాన్ని అందించారని, దీనివల్ల విధాన నిర్ణయాలు వేగంగా అమలవుతున్నాయని అమిత్ షా చెప్పారు. పాలనానుభవంతో కొత్త పాలసీలు తెస్తూ భారత్‌ను ప్రపంచ తయారీ కేంద్రంగా మోదీ తీర్చిదిద్దారని అమిత్ షా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అమిత్ షా 'ఒఒజూ' (ఒకే జిల్లా – ఒకే ఉత్పత్తి) నూతన వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. ఈ పథకం ద్వారా యూపీ యువత ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లే అవసరం లేకుండా సొంత ఊర్లోనే ఉద్యోగాలు పొందుతున్నారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ ట్రేడ్ షో ద్వారా స్థానిక తయారీదారులకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

# 24 గంటల్లో రాజీనామా చేయాలి.. లేదంటే దేశవ్యాప్త ఆందోళన.!

**ఇంటర్నెట్ డెస్క్:**

కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామాను డిమాండ్ చేస్తూ కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) ఉద్యమానికి సిద్ధమైంది. 24 గంటల్లో ఆయన రాజీనామా చేయకపోతే.. వచ్చే నెల 2 నుంచి ముంబైలో దేశవ్యాప్తంగా నిరసనలు చేపడతామని సీజేపీ చీఫ్ అభిజీత్ దీప్కే ప్రకటించారు. ఆ తర్వాత క్రమంగా దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతాలకు విస్తరించేలా చేస్తామన్నారు.ఎన్నికల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) ప్రక్రియలో భాగంగా.. భారీగా ఓటర్లను తొలగించారని సీజేపీ అభ్యంతరం వ్యక్తం చేస్తూ.. ఇదే ప్రధానాంశంగా 'ఎలక్షన్ కమిషన్ లీక్ కరో' పేరిట దేశవ్యాప్తంగా ప్రచారం చేపడుతోంది. 'సర్' ప్రక్రియ పూర్తైన రాష్ట్రాల్లో వెలువడిన గణాంకాలే ఆధారంగా.. డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాల నుంచి సుమారు 13 కోట్లకు పైగా పేర్లు తొలగించారని సీజేపీ ఆరోపిస్తోంది. ఇలా పెద్దఎత్తున ఓట్లను తొలగించడంతో ఓటు హక్కుపై ప్రభావం చూపుతుందని అభిజీత్ దీప్కే ఆరోపించారు. ప్రతి ఓటును చట్టబద్ధంగా, పారదర్శకంగా, సమర్థవంతమైన సమీక్షకు లోబడి ఉందని ఈసీ వివరించాల్సిన బాధ్యత ఉందని ఆయన పేర్కొన్నారు.ఎన్నికల కమిషన్‌లో 'సర్' ప్రక్రియకు సంబంధించిన కొన్ని అంశాలపై ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి అభ్యంతరాలు వ్యక్తం చేశారంటూ వచ్చిన వార్తల నేపథ్యంలో.. సీజేపీ మరింత జోరుగా ప్రచారం చేస్తోంది. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయకపోతే దేశవ్యాప్త ఆందోళనలతో పాటు ఢిల్లీలో 'జంతర్ మంతర్ 2.0' తరహా నిరసన చేపడతామని సీజేపీ గతంలో ప్రకటించింది. గురువారం ప్రకటించిన 48 గంటల గడువు అనంతరం.. అక్టోబర్ 2న ముంబై నుంచి నిరసనలు ప్రారంభిస్తామని దీప్కే తెలిపారు.

# ఎండీఆర్ సెస్ కాదు, పన్ను కాదు, ప్రజలపై భారం లేదు: కేంద్ర మంత్రి నిర్మలాసీతారామన్

**ఇంటర్నెట్ డెస్క్:**

మరికొద్ది రోజుల్లో కొన్ని రకాల యూపీఐ లావాదేవీలపై ఎండీఆర్ ఛార్జీలు అమల్లోకి రానున్న నేపథ్యంలో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ తాజాగా కీలక ప్రకటన చేశారు. ఎండీఆర్ ఛార్జీ సెస్ లేదా పన్ను కాదని అన్నారు. కాబట్టి ప్రజలపై ఎలాంటి భారం ఉండదని స్పష్టం చేశారు. ప్రభుత్వానికి వచ్చే ఆదాయం కూడా ఏమీ లేదని చెప్పారు.చెల్లింపుల వ్యవస్థ నిర్వహణకు బలోపేతానికి ఎండీఆర్ ఛార్జీలు ఉపయోగిస్తారని కేంద్ర మంత్రి వివరించారు. యూపీఐ చెల్లింపుల వ్యవస్థతో ముడిపడ్డ సంస్థలే ఈ ఛార్జీలను పంచుకుంటాయని చెప్పారు. క్రెడిట్ కార్డు, డెబిట్ కార్డులపై ఇప్పటికే వ్యాపారులు ఎండీఆర్ ఛార్జీలు చెల్లిస్తున్నారని గుర్తుచేశారు. కాబట్టి యూపీఐ ఎండీఆర్ ఛార్జీ కొత్తదేమీ కాదని అన్నారు. కస్టమర్లపై భారం పడుతున్నట్లు భావించకూడదని చెప్పారు.అక్టోబర్ 15 నుంచి ఎండీఆర్ ఛార్జీ అమల్లోకి రానున్న విషయం తెలిసిందే. ఈ ఛార్జీని చెల్లింపుల విలువలో 0.4 శాతంగా ఎన్‌పీసీఐ ఖరారు చేసింది. రూ.2 వేలకు పైబడిన కొన్ని వాణిజ్య యూపీఐ చెల్లింపులపై ఈ ఛార్జీ విధించనున్నారు. అంతేకాకుండా, ఈ ఛార్జీ గరిష్ఠంగా రూ.300 దాటకూడదని కూడా ఎన్‌పీసీఐ పేర్కొంది. ఇక అత్యవసర సేవలైన రైల్వే, టెలికం, ఫ్యూయల్, ఇన్సూరెన్స్ వంటి విషయాల్లో ఎండీఆర్ ఛార్జీని రూ.5 కే పరిమితం చేశారు.అంతేకాకుండా, చిన్న వ్యాపారాలకు నెలకు రూ.1 లక్షల వరకూ ఎండీఆర్ ఛార్జీలు కూడా ఉండవని ప్రభుత్వం పేర్కొంది. 96 శాతం వాణిజ్య యూపీఐ లావాదేవీలపై ఎలాంటి ఛార్జీలు ఉండవని తెలిపింది. ఎన్‌పీసీఐ చెప్పేదాని ప్రకారం, ఎండీఆర్ ఛార్జీలో 40 శాతం కస్టమర్‌కు చెందిన బ్యాంకుకు వెళుతుంది. 30 శాతం పేమెంట్ గేట్‌వేకు, 20 శాతం యూపీఐ యాప్‌కు, 10 శాతం స్పాన్సరింగ్ బ్యాంకుకు చెందుతాయి.

# బ్యాంకుల సమ్మె నేపథ్యంలో సర్కారు నిర్ణయం

**న్యూఢిల్లీ,**

ప్రభుత్వ రంగ బ్యాంకుల ఉద్యోగుల మూడు రోజుల సమ్మె నేపథ్యంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. కేంద్రప్రభుత్వం తన ఉద్యోగులకు 2026 సెప్టెంబరు సంబంధించిన వేతనాలను ఐదు రోజులు ముందుగా, శుక్రవారమే(సెప్టెంబరు 25న) చెల్లించనుంది. ఉద్యోగులకు వేతనాలతోపాటు కేంద్ర ప్రభుత్వ పెన్షన్‌దారుల పింఛన్లు కూడా శుక్రవారమే వారివారి బ్యాంకు ఖాతాల్లో జమ కానున్నాయి. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్ని శాఖలు, విభాగాలను కేంద్రం ఇప్పటికే ఆదేశించింది. రక్షణ, తపాలా, టెలికాం సహా అన్ని శాఖలు, అన్ని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల ఉద్యోగులు, పారిశ్రామి క ఉద్యోగులు, కేంద్ర ఫించనుదారులకు ఈ నిర్ణయం వర్తిస్తుంది. శుక్రవారం చెల్లించే మొత్తాన్ని అడ్వాన్స్‌గా పరిగణిస్తారు. పూర్తి నెల జీతం లెక్క తేలిన తర్వాత ఏమైనా తేడాలు ఉంటే అక్టోబరు నెల జీతంలో వాటిని సర్దుబాటు చేస్తారు. కాగా, సెప్టెంబరు 26 నుంచి అక్టోబరు 4వ తేదీ వరకు తొమ్మిది రోజుల్లో ప్రభుత్వ రంగ బ్యాంకులు మూడు రోజులు మాత్రమే పని చేయనున్నాయి.

# కేదార్‌నాథ్‌లో 5 నెలల్లోనే 50 టన్నుల చెత్త.. మూడేళ్ల కంటే ఇదే అధికం!

**ఇంటర్నెట్ డెస్క్:**

ప్రముఖ శైవక్షేత్రమైన కేదార్‌నాథ్‌లో పర్యాటకుల రద్దీతో రోజురోజుకూ చెత్తాచెదారం ఎక్కువైపోతోంది. యాత్రికుల రద్దీ ప్రభావం కారణంగా.. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు కేవలం ఐదు నెలల్లోనే సుమారు 50.30 మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోయింది. గత మూడేళ్లలో ఎన్నడూలేని విధంగా ఇంత భారీగా వ్యర్థాలు పేరుకుపోవడం ఆందోళన కలిగిస్తోంది.ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాకు చెందిన అమిత్ గుప్తా అనే వ్యక్తి సమాచార హక్కు చట్టం(ఆర్టీఐ) కింద కోరిన వివరాల మేరకు కేదార్‌నాథ్ నగర్ పంచాయతీ కార్యాలయం ఇచ్చిన సమాధానంలో ఈ వివరాలు వెల్లడయ్యాయి. గణాంకాల ప్రకారం.. కేదార్‌నాథ్‌లో 2023లో 32.58 టన్నులు, 2024లో 26.10 టన్నులు, 2025లో 21.40 టన్నుల వ్యర్థాలు నమోదయ్యాయి. అయితే.. ఈ ఏడాది ఏప్రిల్–ఆగస్టు నెలల్లోనే అది 50.30 టన్నులకు చేరింది. ఈ పరిమాణం 2023 ఏడాది మొత్తంతో పోలిస్తే సుమారుగా 54 శాతం ఎక్కువ కాగా.. 2024తో పోలిస్తే 93 శాతం, 2025తో పోలిస్తే ఏకంగా 135 శాతం అధికం కావడం గమనార్హం.ఈ ఏడాది నెలల వారీగా చూస్తే.. ఏప్రిల్‌లో 1.7 టన్నుల వ్యర్థాలు నమోదవ్వగా.. మే నెలలో యాత్రికుల రద్దీ పెరగడంతో అది ఒక్కసారిగా 16.3 టన్నులకు చేరింది. జూన్‌లో 11.5 టన్నులు, జూలైలో 10.5 టన్నులు, ఆగస్టులో 10.3 టన్నుల చెత్త పేరుకుపోయింది. ఈ వ్యర్థాల ద్వారా ఇప్పటివరకు సుమారు 20 మెట్రిక్ టన్నుల ప్లాస్టిక్ వెలువడినట్లు తెలుస్తోంది. ఇందులో 18.5 టన్నులు(సుమారు 92.5 శాతం) ప్రాసెస్ చేసినట్లు అధికారులు తెలిపారు. మరో 1.5 టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు అలాగే ఉన్నాయని చెప్పారు.కేదార్‌నాథ్‌లో చెత్త నిర్వహణ కోసం 30 వేల చదరపు అడుగుల ల్యాండ్‌ఫిల్ సామర్థ్యం ఉన్నట్లు అక్కడి పంచాయతీ కార్యాలయం వెల్లడించింది. ప్రస్తుతం.. అందులో 28 వేల చదరపు అడుగుల స్థలం మిగిలుందని పేర్కొంది. ఐదేళ్ల కాలంలో అక్కడ 4 ల్యాండ్‌ఫిల్స్ నిర్మించినట్లు తెలిపింది.

# సాహితీ ఇన్‌ఫ్రా కేసులో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి ఈడీ నోటీసులు

**హైదరాబాద్,**

శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి ఈడీ అధికారులు ఈరోజు (శుక్రవారం) నోటీసులు జారీ చేశారు. సాహితీ ఇన్‌ఫ్రా మనీలాండరింగ్ కేసులో ఈ సమన్లు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ నెల 27వ తేదీన ఆయన విచారణకు రావాలని ఈ నోటీసులో తెలిపారు. రూ.2.1 కోట్ల లావాదేవీలపై ఆరా తీయనున్నారు. తెలంగాణ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ అధికారులు ఈ నోటీసులు ఇచ్చినట్లు తెలుస్తోంది.ప్రీ లాంచ్ పేరుతో కొనుగోలుదారుల నుంచి నగదు వసూలు చేసినట్లు అరికెపూడి గాంధీపై ఆరోపణలు ఉన్నాయి. ఈ నిధులను కుటుంబ సభ్యుల ఖాతాలకు మళ్లించినట్లు ఆరోపణలు ఉన్నాయి. గతంలో రూ.161 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసిన విషయం తెలిసిందే. మరో విడతలో రూ.12.6 కోట్ల ఆస్తులను అటాచ్ చేశారు. ఇప్పటివరకు 56 బ్యాంక్ ఖాతాలను అధికారులు సీజ్ చేశారు. సాహితీ ఇన్‌ఫ్రా ఎండీ లక్ష్మీనారాయణను 2024లో అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.

# బాలాపూర్ లడ్డూ వేలం.. రూ.39 లక్షలకు ప్రణీత్ రెడ్డి సొంతం

**హైదరాబాద్,**

భాగ్యనగరంలో ఎంతో ప్రత్యేకత ఉన్న బాలాపూర్ వినాయకుడి లడ్డూను రూ.39 లక్షలకు సామ ప్రణీత్ రెడ్డి దక్కించుకున్నారు. గతేడాది బాలాపూర్ గణేశుడి లడ్డూ ధర రూ.35 లక్షలు పలుకగా.. ఈ సారి రూ.4 లక్షలు అదనంగా లడ్డూ ధర పలికింది. అర్బన్ గ్రూప్‌కు చెందిన ప్రణీత్ రెడ్డి లడ్డూను వేలం పాటలో మరో వ్యక్తితో పోటీ పడి దక్కించుకున్నారు.అలాగే ఈ వేలం పాటలో మర్రి రవికిరణ్ రెడ్డి (చంపాపేట్), కేవీపి ఫ్లవర్ మర్చంట్– కందాల శాలిని వీరేందర్ రెడ్డి (చంపాపేట్), కంచర్ల శివా రెడ్డి (హస్తినాపురం), ది సుమీ కో– సామ దయానంద్ రెడ్డి & సామ వరుణ్ రెడ్డి(లండన్), జీవీఆర్ డెవలపర్స్ – గడ్డం నవీన్ రెడ్డి (హస్తినాపురం), శ్రీకాంత్– పీవీకే గ్రూప్, ఇబ్రాం ప్రత్యూష్ (బాలాపూర్) పాల్గొన్నారు. చివరకు రూ.39 లక్షలకు ప్రణీత్ రెడ్డి లడ్డూను సొంతం చేసుకున్నారు. 21 కిలోల బాలాపూర్ గణేశుడి లడ్డూ కోసం 9 మంది దరఖాస్తు చేసుకోగా.. అందులో ఐదు కంపెనీలు ఉండటం విశేషం. కేవలం లడ్డూ కోసమే ఎన్ఆర్ఐలు బాలాపూర్‌కు తరలివచ్చారు.1994లో లడ్డూ వేలం పాట మొదలవగా.. తొలిసారి రూ.450 ధర పలికింది. ఇక అప్పటి నుంచి లడ్డూ ధర అంతకంతకూ పెరుగుతూ వస్తోంది. ఈ ఏడాది రూ.39 లక్షలకు చేరింది. బాలాపూర్ వినాయకుడి లడ్డూను సొంతం చేసుకుంటే సుఖసంతోషాలతో పాటు సిరిసంపదలూ కలుగుతాయని భక్తుల నమ్మకం. లడ్డూ వేలం ముగిసిన అనంతరం బాలాపూర్ గణేశ్ విగ్రహం నిమజ్జనం ఊరేగింపు ప్రారంభమైంది. బాలాపూర్ వినాయకుడిని హుస్సేన్‌సాగర్‌లో నిమజ్జనం చేయనున్నారు.

# భారీ వర్షాలతో వంశధార, నాగావళి నదులకు వరద ఉధృతి

భారీ వర్షాల నేపథ్యంలో ఉత్తరాంధ్రలోని ప్రధాన నదులైన వంశధార, నాగావళిలో వరద ఉధృతి క్రమంగా పెరుగుతోంది. నదీ ప్రవాహం పోటెత్తుతుండటంతో అధికారులు ప్రధాన బ్యారేజీల వద్ద మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. ఈ క్రమంలో నదీ పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది. వంశధార నదిపై ఉన్న గొట్టా బ్యారేజ్ వద్ద అధికారులు మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. ప్రస్తుతం ఈ బ్యారేజ్‌లోకి 41,014 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుండగా, అంతే మొత్తంలో నీటిని సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. మరోవైపు నాగావళి నదిలోనూ వరద ప్రవాహం కొనసాగుతోంది. తోటపల్లి బ్యారేజ్ వద్ద ఇన్–ఫ్లో, అవుట్–ఫ్లో 45,661 క్యూసెక్కులుగా నమోదవుతోంది. నాగావళి నదిపై ఉన్న నారాయణపురం ఆనకట్ట వద్ద ప్రవాహం 59,700 క్యూసెక్కులకు చేరడంతో అధికారులు అక్కడ కూడా మొదటి ప్రమాద హెచ్చరికను అమలులోకి తెచ్చారు. ఈ పరిస్థితులపై రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ స్పందిస్తూ.. నదీ పరివాహక ప్రాంతాల ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

# తీవ్ర వాయుగుండం ఎఫెక్ట్..

**జలదిగ్బంధంలో కళ్లికోట!**

**నాలుగు రోజులుగా భారీ వర్షాలు.. విద్యుత్, రాకపోకలు బంద్**

**పార్వతీపురం మన్యం**

కోమరాడ మండలం కళ్లికోట గ్రామాన్ని వరద నీరు చుట్టుముట్టింది.గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో గ్రామం చుట్టూ నీరు చేరడంతో.. ప్రజలు బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో పాటు రాకపోకలు కూడా పూర్తిగా బంద్ అయ్యాయి.చుట్టూ నీరు.. మధ్యలో గ్రామం.. ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి సహాయక చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ శ్రేణులు చురుగ్గా పాల్గొనాలి

యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి గారు

ఈ నెల 28వ తేదీ నుంచి ప్రారంభం కానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ శ్రేణులు చురుగ్గా పాల్గొని అత్యధిక సంఖ్యలో పట్టభద్రుల ఓటర్లను నమోదు చేయించాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి గారు కోరారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్ గారి అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశానికి యువజన కాంగ్రెస్ రాష్ట్ర సహాయ ఇన్‌చార్జ్ భవ్య గారితో కలిసి యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి గారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా శివచరణ్ రెడ్డి గారు మాట్లాడుతూ.. తెలంగాణలో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలను యువజన కాంగ్రెస్ శ్రేణులు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని సూచించారు. ఓటరు నమోదు ప్రక్రియ ప్రారంభం నుంచి పోలింగ్ వరకు ప్రతి దశలో అప్రమత్తంగా ఉంటూ, అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడి ఓటును నమోదు చేయించేలా క్షేత్రస్థాయిలో విస్తృతంగా పనిచేయాలని అన్నారు. అధికారంలో ఉన్న సమయంలో పట్టభద్రులు, నిరుద్యోగులు, ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వేల సంఖ్యలో ఉద్యోగాల భర్తీకి చర్యలు చేపట్టి నియామకాలు కొనసాగిస్తోందని అన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మళ్లీ గెలిచేందుకు బీఆర్ఎస్ పార్టీ అడ్డగోలు హామీలతో పట్టభద్రులను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తోందని, అయితే పట్టభద్రులు గత పాలనను దృష్టిలో ఉంచుకుని తగిన సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ఇప్పటి నుంచే కార్యాచరణ రూపొందించుకుని ప్రతి నియోజకవర్గం, ప్రతి మండలం, ప్రతి పట్టభద్రుడి వరకు యువజన కాంగ్రెస్ శ్రేణులు చేరుకోవాలని శివచరణ్ రెడ్డి గారు పిలుపునిచ్చారు. ఓటరు నమోదు కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి, ఎన్నికల వరకు సమన్వయంతో పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి యువజన కాంగ్రెస్ శ్రేణులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ గూడూరు నిఖిల్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా ఇంచార్జ్ వెలిమినేటి సురేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కొమ్ము జోహార్, టిపిసిసి సెక్రటరీ నవీన్ ఆచారి, శక్తి సూపర్ షీ కొత్త విద్య రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శ్రావ్య రెడ్డి, కందుకూరి అంబేద్కర్, నియోజకవర్గాల అధ్యక్షులు జావేద్, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

# శోభాయాత్రల్లో నృత్యాలతో అలరించిన కొత్త్వాల

పాల్వంచ అన్వేషనేత్రం: గణేష్ నిమజ్జనం సందర్భంగా పాల్వంచ పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో గురువారం రాత్రి నిర్వహించిన గణేష్ శోభాయాత్రలు భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి. ఈ సందర్భంగా పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్త్వాల శ్రీనివాసరావు పలు శోభాయాత్రల్లో పాల్గొని నృత్యాలు చేస్తూ యువత, భక్తులను

ఉత్సాహపరిచారు. బీసీఎం రోడ్డులో పాల్వంచ కా మహరాజ్ కమిటీ నాయకులు బేతంశెట్టి వెంకట్, బేతంశెట్టి విజయ్ సోదరులు, సంతోష్‌రెడ్డి (బబ్లూ) ఆధ్వర్యంలో నిర్వహించిన శోభాయాత్రలో కొత్త్వాల శ్రీనివాసరావు పాల్గొని నృత్యాలతో సందడి చేశారు. అలాగే పాతపాల్వంచ ఆర్‌టీసీ కాలనీ నిర్వాహకులు ఫోటో బాబీ ఆధ్వర్యంలో నిర్వహించిన శోభాయాత్రలోనూ కొత్త్వాల పాల్గొని నృత్యాలు చేశారు. కొత్త్వాలతో పాటు ఆయన సతీమణి, పాతపాల్వంచ 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్త్వాల విమలాదేవి కూడా శోభాయాత్రలో నృత్యాలు చేస్తూ భక్తులను అలరించారు. దీంతో శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు, యువత ఉత్సాహంగా కేరింతలు కొట్టారు. ఈ సందర్భంగా కొత్త్వాల శ్రీనివాసరావు మాట్లాడుతూ గణేశుడిని భక్తిశ్రద్ధలతో పూజించడం పూర్వజన్మ సుకృతమన్నారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులు సకల మానవాళికి సుఖసంతోషాలు, శాంతిని అందించాలని ఆకాంక్షించారు. గణనాథుని దీవెనలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్ కొత్త్వాల విమలాదేవితో పాటు చింతా నాగరాజు, చిన్న పండు, మస్తాన్, సాగర్, బోగిని శ్రీను, బోగిని సందీప్, ఫోటో బాబీ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మందుల సామేలు శిష్యుడిగా ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు

మోత్కూర్‌లో కాంగ్రెస్‌కు నాగార్జున రెడ్డి బలం

నల్లగొండ/మోత్కూర్, సెప్టెంబర్ 25 ( అన్వేషనేత్రం): పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బద్దం నాగార్జున రెడ్డి పార్టీ బలోపేతానికి చురుగ్గా కృషి చేస్తున్నారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు శిష్యుడిగా, ఆయన మార్గదర్శకత్వంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామ్యమవుతున్నారు. ప్రజా సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో ముందుంటున్నారు. పట్టణంలో కాంగ్రెస్ కార్యకర్తలను సమన్వయం చేస్తూ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నారు. ఎమ్మెల్యే మందుల సామేలు



సూచనలు, ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ మోత్కూర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూర్చడమే లక్ష్యంగా నాగార్జున రెడ్డి ముందుకు సాగుతున్నారు.

నవరాత్రులు భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో వైభవంగా పూజలందుకున్న గణనాథుడు గంగమ్మ ఒడికి చేరుతున్న సందర్భంగా ప్రజలందరికీ గణేష్ నిమజ్జనోత్సవ శుభాకాంక్షలు.

# రక్తదాన శిబిరం విజయవంతం -- దీజీవీ రామన్నపేట

బీజేవైఎం నల్గొండ జిల్లా యువ నాయకులు అక్కేనపల్లి సైదులు గారి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి పుట్టినరోజు సందర్భంగాసెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 17 వరకు నిర్వహిస్తున్నసేవ సంకల్ప అభియాన్ కార్యక్రమాలలో భాగంగా ఈరోజు రామన్నపేట మండల కేంద్రంలో రక్తదాన శిబిరం అధిక సంఖ్యలో యువకులు పెద్దలు మహిళలు పాల్గొని విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెవైయం నల్లగోండ జిల్లా యువ మోర్చ అధ్యక్షులు కంబాల పల్లి సతీష్ యాదవ్ గారు. నల్లగోండ బిజెపి ఉపాధ్యక్షులు మైల నరసింహ గారు. బిజెపి నల్లగోండ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏల్ల సంజీవరెడ్డి. జయరపు రామ కృష్ణ గారు. బిజెపి రాష్ట్ర నాయకులు కన్నేగంటి వేంకటేశ్వర చారి గారు. మాజీ మండల అధ్యక్షుడు పల్లపు దుర్గయ్య. బిజెపి మండల ప్రధాన కార్యదర్శి జంగిలి సత్యనారాయణ. మండల కార్యదర్శి భాత్క నరేష్. రేపాక లింగుస్వామి. బిజెపి సీనియర్ నాయకులు. డోగుపర్తి సుభాష్. కొమ్ము యాదయ్య. సిందం లింగయ్య. ఏలూరి రవి. యాదాసు లక్ష్మణ్ . కూనూరు సుధాకర్ గుండాల అంజయ్య గౌడ్. కొడారి వెంకటేష్ యాదవ్. మెడబోయిన ఉపేందర్. మందడి శ్రీధర్ రేడ్డి. సింగం లింగుస్వామి. గజం సత్యం. ఎలే వేంకటనర్సయ్య. జల్లా లక్ష్మీనారాయణ. బడూగు యాదగిరి. అప్పం లక్ష్మనర్సయ్య. తిరుమలేష్. యువ మోర్చ నాయకులు దావనూరి అజయ్. నూకలి సైదులు. రేఖ నరసింహ. సంతోష్. సురేష్. పరిమేష్. సైదులు. అజయ్. శివ . శేఖర్. అరవింద్. రాము. కూనూరు నవీన్. సింగం మత్స్య గిరి. షోషబోయిన మాధవ్ యాదవ్. ఎర్రబోయిన వేంకటేష్. సల్ల కార్తిక్. చేరుకు గణేష్. బైరు వేంకన్న. అక్కేనపల్లి రాంబాబు. పెద్దలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు...

# వందేమాతరం గీతానికి 150 ఏళ్లు

పాల్వంచ అన్వేషనేత్రం:

వందేమాతరం గీతం రచించబడి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న వందేమాతరం జయంతి ఉత్సవాల్లో భాగంగా పాల్వంచలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యాలయంలో విద్యాభారతి--నవమి భారతి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా విద్యార్థులు "ఏకకాలం.. ఏకలయ.. ఏకస్వరం" అనే నినాదంతో సంపూర్ణ వందేమాతరం గీతాన్ని ఆలపించారు. దేశవ్యాప్తంగా కోటి గొంతులతో వందేమాతరం గీతాన్ని ఆలపించే కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. వందేమాతరం గీతం

ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయడం, జాతీయ భావాన్ని పెంపొందించడమే కార్యక్రమం ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పార్థసారథి మాట్లాడుతూ.. బంకిమ్ చంద్ర చటర్జీ 1875లో ఆనందమఠం నవలలో వందేమాతరం గీతాన్ని రచించారని తెలిపారు. "వందేమాతరం" అంటే "ఓ తల్లీ.. నీకు వందనం" అనే భావన అని, దేశాన్ని తల్లిగా భావించే సంస్కృతికి ఈ గీతం ప్రతీకగా నిలిచిందన్నారు. స్వాతంత్ర్య సమర కాలంలో వందేమాతరం గీతం స్వాతంత్ర్య సమరయోధులకు స్ఫూర్తినిచ్చిన నినాదంగా నిలిచిందని పేర్కొన్నారు.

కార్యక్రమంలో శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యాలయ పాఠశాల కార్యదర్శి ఆకుల ఆనంద్, ప్రధానోపాధ్యాయులు జక్కుల సుజాత, పత్రికా విలేకరి లెనిన్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పాల్వంచ పట్టణ అధ్యక్షుడు రాపాక రమేష్, కార్పొరేటర్ చెరుకు భాగ్యలక్ష్మి, అపర్ణ, సూర్యనారాయణతో పాటు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీగా పున్నా కైలాష్ నేత?...

గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా పున్నా కైలాష్ నేత?...

త్వరలో భర్తీ కానున్న మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో ఆయనకు అవకాశం దక్కనున్నట్లు ప్రచారం...బీసీ సామాజికవర్గం నుంచి కాంగ్రెస్ అధిష్టానం కైలాష్ పేరును పరిశీలిస్తున్నట్లు సమాచారం...సీఎం రేవంత్‌రెడ్డికి సన్నిహితుడిగా ఉన్న నేపథ్యంలో పదవి దాదాపు ఖాయమనే విశ్లేషకుల అంచనా....విద్యార్థి నాయకుడిగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన కైలాష్ నేత...మునుగోడు బై పోల్ లో అధిష్టానానికి నమ్మకస్తుడిగా పనిచేసిన కైలాష్ నేత... మునుగోడు ఉప ఎన్నికల్లో అధికార పార్టీ టిఆర్ఎస్ నుంచి మంచి అవకాశాలు వచ్చిన వదులుకున్న నేతగా గుర్తింపు...కష్టకాలంలో

పార్టీకి వెన్నుదన్నుగా నిలిచిన నేతగా గుర్తింపు...తన సేవలను గుర్తించి డిసిసి అధ్యక్షుడి పదవి ఇచ్చి గౌరవించిన కాంగ్రెస్ అధిష్టానం...డీసీసీ అధ్యక్షుడిగా నియోజకవర్గాల్లో పార్టీ శ్రేణులను సమర్థంగా నడిపిస్తున్న నేతగా గుర్తింపు...

నవరాత్రులు భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో వైభవంగా పూజలందుకున్న గణనాథుడు గంగమ్మ ఒడికి చేరుతున్న సందర్భంగా ప్రజలందరికీ గణేష్ నిమజ్జనోత్సవ శుభాకాంక్షలు.

విఘ్నాలను తొలగించి, సుఖశాంతులు ప్రసాదించే గణేశుడి అనుగ్రహం ప్రతి కుటుంబంపై ఉండాలని, ప్రజలందరి జీవితాల్లో ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం నిండాలని కోరుకుంటూ అందరికీ గణేష్ నిమజ్జనోత్సవ శుభాకాంక్షలు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్ : గోర్ల రమేష్ తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# ముసుగులు మారాలి

నేరాల విషయంలో పోలీసులకు చిక్కినవారు నలుగురికి కనబడేందుకు ఇష్టపడక ముఖాలు దాచుకుంటూ వడి వడిగా వెళుతుంటారు. మీడియా కెమెరాలకు దొరకకుండా తలకు ఏదైనా అడ్డంగా పెట్టుకుంటారు. ఇలాంటి పరిస్థితుల్లో చాలామంది చేతి రుమాళ్లు, మాస్కులను వాడుతుంటారు. సమాజంలో గుర్తింపు ఉన్నవారు నేర అనుమానితుడిగా పోలీసుల పక్కన నడవడానికి సిగ్గుపడుతుంటారు. పరువు పోతుందనే భావనతో తమ ముఖాలు కనబడనీయరు. తెలిసిపోతే కుటుంబ సభ్యులకు తలవంపుగా ఉంటుందని తమ గుర్తింపును కనుమరుగు చేస్తుంటారు. సభ్యసమాజంలో పెద్ద మనుషుల్లా చలామణి అయ్యేవారి అసలు రంగు బయట పడ్డాక ముఖం చెల్లక ఇలా దాచేస్తూ ఉంటారు. పరిస్థితి మరీ ఘోరంగా ఉంటుంది. కెమెరా కంటికి చిక్కకుండా వారు పడే పాట్లు అన్ని ఇన్ని కావు. లండన్‌లో ఉంటూ ఉద్యోగాలు ఇప్పిస్తామని ఎందరినో మోసగించి కోట్లు కాజేసిన ఒకావిడను హైదరాబాద్ ఎయిర్ పోర్ట్‌లో పోలీసులు ఇటీవల అరెస్టు చేశారు.

యూ ట్యూబ్ రీళ్లలో ఆమె రూపం అందరికి తెలిసినా నలుగురిలో ముఖం ఎత్తుకోలేక మాస్కును, చేతిరుమాలును అడ్డం పెట్టుకొని ఆమె జారుకున్నారు. ఈ రోజుల్లో చేతిలో స్మార్ట్ ఫోన్ ఉంటే చాలు, క్షణాల్లో సమాచారం ప్రపంచానికి తెలిసిపోతోంది. పత్రికల్లో, టివిల్లో రాకముందే సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. లాభసాటి వ్యాపారం ఇది ఇలా ఉంటే, కొందరి ముఖాలకు పోలీసులే నల్లని ముసుగులు వేసి కోర్టుకు, మీడియా ముందుకు తెచ్చే సంఘటనలు చూస్తుంటాం. ఇది తప్పనిసరి అయిన చట్టపరమైన విషయం. అనుమానితుడిగా అరెస్టు అయినవారి గుర్తింపును బహిర్గతం చేయకుండా ఉంచడం పౌరుడిగా వారికి రాజ్యాంగపరంగా ఉన్న హక్కు. నేరం రుజువై కోర్టు శిక్ష విధించేదాకా ఆయన సాధారణ పౌరుడే. అందుకే ఆయన ముఖాన్ని ముసుగుతో కప్పుతున్నారు. టెస్ట్ ఐడెంటిఫికేషన్ పెరేడ్‌లో సాక్షులు గుర్తుపట్టేదాకా ఈ దాగుడుమూత అవసరం. ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ ప్రకారం ఈ పరేడ్ జరుగుతుంది. జాతీయ మానవ హక్కుల కమిషన్ సిఫారసుల మేరకు పరేడ్‌లో ఇతరులెవ్వరినీ అనుమతించరు. జ్ష్ట్రఅఎం ాశ్రీంశీ =ఘుస – రైతు భరోసాకు డ్రోన్ టెక్నాలజీ ాంజవతీఅంవఎవత్ రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం దేశంలోని పౌరులకు గౌరవంగా బతికే వ్యక్తిగత హక్కు ఉంటుంది. అదే ఆర్టికల్ లోని సెక్షన్ 14 ప్రకారం విచారణ న్యాయబద్ధంగా జరగాలి. అందుకే ఒకే ఎత్తూ, చిత్తూ, రంగు రూపులో ఉన్న ఐదారుగురితో అనుమానితుడిని కలిపి నిలబెడతారు. వారిలో అసలు దొంగ ఎవరో సాక్షులు కనిపెట్టాలి. అవసరమైతే వీడియో ద్వారా జడ్జి సమక్షంలో నిందితుడి గుర్తింపు పరోక్షంగా చేపట్టవచ్చు. దీని వల్ల నిందితుడి వల్ల సాక్షులకు ఎలాంటి ప్రమాదం ఉండదు. ఈ పెరేడ్ తరవాత ముసుగు తొలగిపోవచ్చు. తీవ్రమైన నేరాలు పాల్పడినవారిగా అరెస్టు అయినవారికి కూడా ముసుగు అవసరమవుతుంది. మాదకద్రవ్యాల రవాణా, బ్యాంకు దోపిడీ, సామూహిక అత్యాచారం లాంటి భారీ నేరాలలో పట్టుబడినవారి వివరాలు గోప్యంగా ఉంచాలని ఇలా చేస్తారు. మిగతా ముఠాలకు వీరి వివరాలు తెలియకుండా, వారు జాగ్రత్త పడకుండా ఈ దాపరికం పనికొస్తుంది. చేతికి చిక్కిన తీవ్రవాదుల ముఖాలను కూడా బయట పెట్టరు. దొరికినవారెవరు, పోలీసుల వెంట ఉన్నది తమవారే అనే వివరాలు తెలిస్తే వారిపై దాడి జరిగే అవకాశం ఉంటుంది. జతీఅఎవడ జీబర్అషెవ రహస్యాలు బయటపెడతాడనే ఉద్దేశంతో దూరంగా నుంచైనా వారిని చంపేయవచ్చు. లైంగిక అత్యాచార నిందితులైనవారి ముఖాలు కప్పేయక తప్పదు. వారిని చూస్తే జనం ఆవేశంతో ఎంతకైనా తెగించవచ్చు. ఇలాంటి నిందితులను ముసుగుతో కోర్టులకు తీసుకెళ్ళడం సులభంగా ఉంటుంది. అవసరమైతే మరో ఇద్దరు ముగ్గురు ముసుగు డమ్మీలను వేర్వేరు వాహనాల్లో తీసికెళుతుంటారు. అసలు నిందితుడు ప్రజలకు, దాడి తలపెట్టినవారికి తెలియకుండా ఈ జాగ్రత్తలు తీసుకుంటారు.

# ఎమిరేట్స్ విమానాల్లో పవర్ బ్యాంక్‌లు నిషేధం

**దుబాయ్:**

యుఎఇ జాతీయ విమానయాన సంస్థ ఎమిరేట్స్ విమానాల్లో పవర్ బ్యాంక్‌ల వాడకాన్ని నిషేధించింది. ఈ నిర్ణయం అక్టోబర్ 1 నుండి అమల్లోకి వచ్చింది. కొత్త నిబంధన ప్రకారం, ప్రయాణీకులు తమ క్యాబిన్ బ్యాగేజీలో 100 వాట్-అవర్స్ కంటే తక్కువ సామర్థ్యం గల పవర్ బ్యాంక్‌ను తీసుకెళ్లవచ్చు. కానీ పవర్ బ్యాంక్‌ను విమానం అంతటా ఉపయోగించకూడదు. స్మార్ట్‌ఫోన్‌లు, టాబ్లెట్‌లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను ఛార్జ్ చేయడానికి లేదా విమానం సీటులోని విద్యుత్ సరఫరాను ఉపయోగించి పవర్ బ్యాంక్‌లను రీఛార్జ్ చేయడానికి పవర్ బ్యాంక్‌లను ఉపయోగించలేరు. ప్రమాదాలను తగ్గించడానికి, భద్రతను దృష్టిలో ఉంచుకోవడానికి ఈ చర్య తీసుకున్నట్లు ఎమిరేట్స్ అధికారులు తెలిపారు. అన్ని ఎమిరేట్స్ విమానాల్లో సీటులో ఛార్జింగ్ సౌకర్యాలు ఉన్నాయి. అయితే, ప్రయా

ణీకులు తమ ప్రయాణాన్ని ప్రారంభించే ముందు %-% ముఖ్యంగా సుదూర విమానాల్లో %-% తమ పరికరాలను పూర్తిగా ఛార్జ్ చేయాలని ఎమిరేట్స్ తెలిపింది. ప్రయాణీకుల చేతుల్లో ఉన్న అన్ని పవర్ బ్యాంక్‌లు సామర్థ్యం, రేటింగ్ సమాచారాన్ని కలిగి ఉండాలి. పవర్ బ్యాంక్‌లను విమానం యొక్క ఓవర్‌హెడ్ స్టోవేజ్ బిన్‌లో ఉంచకూడదని ఎమిరేట్స్ ఆంక్షలు జారీ చేసింది. వాటిని సీటు జేబులో లేదా వాటి ముందు సీటు కింద ఉన్న బ్యాగ్‌లో ఉంచాలి. చెక్డ్ లగేజీలో పవర్ బ్యాంకులు అనుమతించబడవు. పవర్ బ్యాంకులలో ఉపయోగించే లిథియం బ్యాటరీల వల్ల కలిగే ప్రమాదాలను నివారించడానికి ఈ చర్య తీసుకోబడిందని వారు పేర్కొన్నారు.

## యుద్ధ విమానాల తయారీ పోటీలో అదానీ, టాటా..

న్యూఢిల్లీ : ఐదో తరానికి చెందిన యుద్ధ విమానాలను తయారు చేసేందుకు ఏడు భారతీయ కంపెనీలు రక్షణ మంత్రిత్వ శాఖకు బిడ్లు సమర్పించాయి. అమెరికా, రష్యా, చైనా దేశాలు ఈ తరహా యుద్ధ విమానాలను దేశీయంగానే తయారు చేసుకుంటున్నాయి. వాటి సరసన చేరాలని నిర్ణయించుకున్న రక్షణ శాఖ దేశీయ కంపెనీల నుంచి బిడ్లను ఆహ్వానించింది. అత్యాధునిక మధ్య శ్రేణి యుద్ధ విమానాల (ఎఎంసిఎ) తయారీకి ప్రముఖ సంస్థలైన ఎల్ అండ్ టి, హాల్, అదానీ డిఫెన్స్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్, కల్యాణ్ స్ట్రాటజిక్ సిస్టమ్స్ ముందుకు వచ్చాయి. 2030వ దశకం మధ్య నాటికి ఈ విమానాలు రక్షణ శాఖకు అందుతాయి.

# తొలి ట్రిలియనీర్ దిశగా కుబేర ఎలాన్‌మస్క్ రికార్డు ..!

**ఇంటర్నెట్ :**

ఎలాన్‌మస్క్ రికార్డు స్పష్టించారు. ఫోర్బ్స్ ప్రకారం %ా% ఎలాన్ మస్క్ చరిత్రలో తొలి వ్యక్తిగా 500 బిలియన్ డాలర్లకుపైగా సంపత్తి కలిగిన వ్యక్తిగా నిలిచారు. ఇది ప్రధానంగా టెస్లా షేర్ల విలువ పెరగడం, ఆయన ఇతర కంపెనీలు.. ఎఐ స్టార్టప్ ఎక్స్ ఎఐ, రాకెట్ కంపెనీ స్పేస్‌ఎక్స్.. విలువ పెరగడం వల్ల సాధ్యమైంది. బుధవారం మధ్యాహ్నం ఫోర్బ్స్ బిలియనేర్స్ జాబితాలో మస్క్ సంపత్తి 500.1 బిలియన్ డాలర్లుగా నమోదైంది. టెస్లా షేర్లు బుధవారం సుమారు 4 శాతం పెరిగి, మస్క్ సంపత్తిలో మరో 7 బిలియన్ డాలర్లు చేరువయ్యాయి. ఈ ఏడాదిలో టెస్లా షేర్లు 14 శాతం పైగా పెరిగాయి. సెప్టెంబర్ 15 నాటికి మస్క్ టెస్లాలో 12.4 శాతం వాటా కలిగి ఉన్నారు.

## టెస్లా బోర్డు మస్క్‌కి 1 ట్రిలియన్ డాలర్లు పరిహార ప్రణాళిక

వాహన అమ్మకాలు తగ్గడం, లాభాల ఒత్తిళ్లు వంటి సమస్యలతో టెస్లా షేర్లు "ప్రధాన ఏడు టెక్ కంపెనీలు" టెక్ స్టాక్‌లలో తక్కువ పెరుగుదల చూపాయి. ఇటీవల మస్క్ సుమారు 1 బిలియన్ డాలర్లు విలువైన టెస్లా షేర్లు కొని, కంపెనీ భవిష్యత్తుపై విశ్వాసం చూపించారు. గత నెలలో టెస్లా బోర్డు మస్క్‌కి 1 ట్రిలియన్ డాలర్లు పరిహార ప్రణాళిక ప్రతిపాదించింది, అలాగే ఆయనకు ఎక్కువ వాటా ఇవ్వడానికి నిర్ణయం తీసుకుంది. ఎఐ స్టార్టప్ ఎక్స్ ఎఐ, స్పేస్‌ఎక్స్ కంపెనీల విలువ కూడా ఈ ఏడాదిలో పెరిగాయి. జూలైలో ఎక్స్ ఎఐ విలువ సుమారు 75 బిలియన్ డాలర్లుగా ఉంది. సిఎన్‌బిసి ప్రకారం %ా% ఎక్స్ ఎఐ 200 బిలియన్ విలువను సాధించడానికి ప్రయత్నిస్తోంది. కానీ మస్క్ ఆ సమయంలో ఇలాంటి ప్లాన్ లేదని చెప్పారు.రానున్న రోజుల్లో మార్కెట్ విలువను భారీగా పెంచేందుకు టెస్లా ముమ్మర ప్రయత్నాలు చేస్తోంది. రానున్న రోజుల్లో రోబోట్యాక్సీ, ఏఐ మార్కెట్ విస్తరణ వంటి లక్ష్యాలను పెట్టింది. ఈ పనితీరు లక్ష్యాలను ఎలాన్‌మస్క్ సాధిస్తే ప్రతిపాదిత ప్రోత్సాహక ప్యాకేజీ కింద ఆయనకు భారీగా షేర్లు సమకూరనున్నాయి. దాదాపు 900 బిలియన్ డాలర్లు సమకూరనున్నట్లు అంచనా. దాంతో ఆయన సంపద విలువ ట్రిలియన్ డాలర్లు దాటిపోవచ్చని అంచనా. అయితే ప్రస్తుతం ఆయన కొన్ని సవాళ్లను ఎదుర్కొంటున్నారు. చైనాలోని బీవైడీ తదితర కంపెనీల నుంచి పోటీ కూడా పెరిగింది. జర్మనీలో కూడా అమ్మకాలు పడిపోయాయి. ఈయూ దేశాల్లోను ఇదే పరిస్థితి. భారీ విస్తరణ అంచనాలను వెల్లడించింది.

## రెండవ అతి సంపన్నుడిగా లారీ ఎల్లిసన్

స్పేస్‌ఎక్స్ సుమారు 400 బిలియన్ డాలర్ల విలువతో ఇన్సైడర్ షేర్లు విక్రయించి నిధులు సమీకరించడానికి ప్రయత్నిస్తోందని జూలైలో బ్లూమ్బెర్గ్ తెలిపింది. ఈ కంపెనీల విలువ పెరగడం వల్ల మస్క్ సంపత్తి ఇప్పటివరకు రానంత ఎక్కువ స్థాయికి చేరింది. ఒరాకిల్ స్థాపకుడు లారీ ఎల్లిసన్ రెండవ అతి సంపన్నుడిగా, సుమారు 350.7 బిలియన్ డాలర్లు సంపత్తి కలిగి ఉన్నారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్ : గోర్ల రమేష్ తెలుగు దినపత్రిక

**బిజినెస్..**

# గూగుల్‌లో 100 మంది ఉద్యోగులపై వేటు

**గూగుల్ :**

టెక్ దిగ్గజం గూగుల్ మరోసారి ఉద్యోగులపై వేటు వేసింది. క్లౌడ్ విభాగంలో డిజైన్ సంబంధిత రంగాల్లో పనిచేసే 100 మందిని ఈ వారం తొలగించినట్లు సీఎన్‌బీసీ వెల్లడించింది. వీరిలో క్వాంటిటేటివ్ యూజర్ ఎక్స్‌పీరియన్స్ రీసెర్చి బృందం, ప్లాట్‌ఫామ్ అండ్ సర్వీస్ ఎక్స్‌పీరియన్స్ టీం లో సభ్యులు అధికంగా ఉన్నారు.వీరు వినియోగదారుల తీరును డేటా, సర్వేలు, రీసెర్చి ఆధారంగా విశ్లేషించే రోల్స్‌లో పనిచేస్తున్నారు. వీరు ఇచ్చే సమాచారం ఆధారంగా గూగుల్ ప్రొడక్ట్‌లను డిజైన్ చేస్తుంది. దీంతోపాటు కొన్నిరకాల క్లౌడ్ డిజైన్ టీమ్‌లను సగానికి కుదించినట్లు తెలుస్తోంది. తాజాగా ఉద్యోగాలు కోల్పోయినవారిలో అత్యధికంగా అమెరికన్లే ఉన్నారు. ఇక మిగిలినవారిని ప్రత్యామ్నాయ పోస్టుల్లో నియమించింది. కృత్రిమ మేధలో కీలకంగా మారేందుకు గూగుల్ చేపట్టిన పున: వ్యవస్థీకరణలో భాగంగానే ఈ లేఆఫ్‌లు విధించారు. గత నెల జెమినీ, ఏఐ ఓవర్ వ్యూ విభాగాల్లో పనిచేస్తున్న 200 మందికి పైగా కాంట్రాక్ సిబ్బందిని గూగుల్ తొలగించింది. ఈ చర్యలతో ఆ సంస్థలోని చాలామంది సిబ్బందిలో ఉద్యోగ భద్రత, తక్కువ వేతనాలు వంటివాటిపై ఆందోళన చెందుతున్నారని వైర్డ్ సంస్థ కథనంలో పేర్కొంది. అయితే ఉద్యోగులు పని వాతావరణంపై మేనేజ్‌మెంట్‌ను ప్రశ్నించినందుకే ఈ చర్యలు తీసుకొన్నట్లు ప్రచారం కూడా జరిగింది. ఇక ఈ ఏడాది ప్రారంభంలో క్లౌడ్ విభాగంలో సిబ్బందిని గణనీయంగా తగ్గించింది. తమ వ్యాపారానికి కీలక విభాగాలకు దృష్టిసారించాల్సిన అవసరం ఉందని నాడు గూగుల్ పేర్కొంది. గ్లోబల్ బిజినెస్, ప్లాట్‌ఫామ్స్ అండ్ డివైజెస్ డివిజన్‌లో కూడా తన సిబ్బందిని తగ్గించుకుంది. ఇక 2025 ప్రారంభంలో మానవ వనరుల విభాగం, హార్డ్‌వేర్, సెర్చ్, యాడ్స్, మార్కెటింగ్, ఫైనాన్స్, కామర్స్ విభాగాల ఉద్యోగులకు వాలంటరీ ఎగ్జిట్ ప్యాకేజీని ప్రకటించింది.

## మిడిల్ మేనేజ్‌మెంట్‌పై దృష్టి

గూగుల్ మేనేజ్‌మెంట్‌లోని వరుస క్రమాన్ని బాగా తగ్గిస్తోంది. మూడోవంతు మధ్యస్థాయి మేనేజర్లను తొలగించింది. చిన్న టీంలను పర్యవేక్షించేవారు ఈ జాబితాలో ఉన్నారు. నిర్ణయాలు వేగంగా తీసుకోవడం, కార్యకలాపాలను ఓ దారిలోకి తీసుకురావడానికి ఈ చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. 2024 డిసెంబర్ నాటికి లేఆఫ్‌ల తర్వాత 1,83,323 మంది ఉద్యోగులు ఈ సంస్థలో పనిచేస్తున్నారు.

దేవరకద్ర నియోజకవర్గం : అడ్డాకుల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు టై, బెల్ట్, షూస్, బాగ్స్ ను దేవరకద్ర ఎమ్మెల్యే శ్రీ జి. మధుసూదన్ రెడ్డి జీఎంర్ గారు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ గారు మాట్లాడుతూ.. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడంతో పాటు, వారికి అవసరమైన మౌలిక వసతులను కల్పిస్తూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు.అందులో భాగంగా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు విద్యాశాఖను తన వద్దే ఉంచుకుని, గత ప్రభుత్వ హయాంలో నిర్వీర్యమైన విద్యా వ్యవస్థను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేసి విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తున్నారని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు విద్యే బలమైన పునాది అని, ప్రతి విద్యార్థి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాన్ని అందిపుచ్చుకొని, కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.అనంతరం అడ్డాకుల మండలానికి చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ చేసి, తదనంతరం అడ్డాకుల మండలానికి చెందిన కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే జియంఆర్ గారు.

కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా
లిదేవరకద్ర నియోజకవర్గం

రేపు 26.09.2026 శనివారం రోజున గౌరవ మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మైనంపల్లి రోహిత్ గారి పర్యటన వివరాలు

ం 10:30 నిమిషాలకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం బ్రేక్ఫాస్ట్ మెదక్ మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన సెంట్రల్ ఐడ్ కమ్యూనిటీ కిచెన్ ప్రోగ్రాంలో పాల్గొంటారు దీనికి ముఖ్య అతిథులుగా శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి గారు మంత్రివర్యులు మరియు శ్రీ దామోదర్ రాజనర్సింహ గారు మంత్రివర్యులు హాజరవుతారు.

ఉదయం 11:30 నిమిషాలకు వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా వెల్కమ్ బోర్డ్ దగ్గర చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేస్తారు

మధ్యాహ్నం 12:00 గంటలకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆత్మ పథకం కింద జిల్లా స్థాయి కిసాన్ మేళ శ్రీ వెంకటేశ్వర గార్డెన్ మెదక్ ప్రోగ్రాంలో పాల్గొంటారు

కావున

ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయ మిత్రులు హాజరు కావలసిందిగా కోరడమైనది.

ఇట్లు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ మెదక్

# నిమజ్జన ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగుతోంది..

## హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ గారు..

## నిర్వాహకులు, భక్తులు సహకరించి నిమజ్జనాన్ని వేగవంతం చేయాలి.

హైదరాబాద్లో 11 రోజులుగా ఘనంగా నిర్వహించిన గణేశ్ ఉత్సవాల ముగింపు సందర్భంగా ఈరోజు చివరి రోజు నిమజ్జన కార్యక్రమం కొనసాగుతోంది. ఖైరతాబాద్ బడా గణేశ్, బాలాపూర్ గణేశ్తో పాటు హైదరాబాద్ జంట నగరాల్లోని వివిధ ప్రాంతాల్లో ప్రతిష్టించిన గణేశ్ విగ్రహాల

నిమజ్జనం జరుగుతోంది.
మధ్యాహ్నం ఖైరతాబాద్ గణేష్ నిమజ్జనం పూర్తైంది
నిమజ్జన ప్రక్రియను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది.
గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సూచనల మేరకు ప్రభుత్వంలోని అన్ని శాఖలను సమన్వయం చేస్తూ భక్తులకు, ఉత్సవ నిర్వాహకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నాం.ఈరోజు నిమజ్జన ప్రక్రియలో భాగంగా డీజీపీ, జిల్లా కలెక్టర్, జీహెచ్ఎంసీ కమిషనర్, పోలీస్ కమిషనర్ తదితర అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు..

# మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి కోదాడ ఎమ్మెల్యే శ్రీమతి పద్మావతి రెడ్డి ఆదర్శ దపంపతులు

ఆధ్వర్యంలో నిర్వహించిన కోదాడ మెగా జాబ్ మేళా గ్రాండ్ సక్సెస్
35 వేల మందికి పైగా యువత హాజరు...
5,700 మందికి ఉద్యోగ అవకాశాలు.....

హాజరైన శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారు , శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి గారు ఆ మంత్రులు శ్రీధర్ బాబు గారు, కోమటి రెడ్డి వెంకట రెడ్డి గారు, అద్దూరి లక్ష్మణ్ కుమార్ గారు,పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు తదితరులు.



# నకిరేకల్ - కడపర్తి రోడ్డులో నూతన కిరాణం షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే వేముల వీరేశంగారు

నకిరేకల్ పట్టణంలోని కడపర్తి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన రేణుక కిరాణం & జనరల్ స్టోర్స్ ను ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు ... నూతనంగా వ్యాపారం ప్రారంభించిన యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో , కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని శాఖల అధికారులతో నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ వేముల వీరేశం

నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు అన్ని శాఖల అధికారులతో నియోజకవర్గ స్థాయి సమగ్ర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఇరిగేషన్, రోడ్లు, విద్య, వైద్యం, రెవెన్యూ, విద్యుత్, వ్యవసాయం, పోలీస్ తదితర శాఖలకు చెందిన జిల్లా, మండల స్థాయి అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం గారు మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్ధి పనులను వేగవంతం చేయడంతో పాటు ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను అధికారులు సమన్వయంతో పరిష్కరించాలని సూచించారు. ఇరిగేషన్: చెరువులు, కాలువల

పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేసి రైతులకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రోడ్లు: నియోజకవర్గంలో కొత్త రహదారుల నిర్మాణం, ఇప్పటికే మంజూరైన రోడ్ల పనులను త్వరగా ప్రారంభించాలని సూచించారు. మరమ్మతులు అవసరమైన రహదారుల పనులను కూడా వేగవంతంగా పూర్తి చేయాలని

ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు: అర్హులైన పేదలకు రెండో విడతలో ఇళ్ల మంజూరులో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలని, ఇప్పటికే నిర్మాణంలో ఉన్న ఇళ్లను త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్య, వైద్యం: ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రుల్లో మౌలిక వసతులను మెరుగుపరచడంతో పాటు ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్య సేవలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. రెవెన్యూ, వ్యవసాయం రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చూడాలని సూచించారు. రైతులకు వ్యవసాయ

అవసరాల కోసం నిరంతర విద్యుత్ సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజలు తమ సమస్యలతో వచ్చినప్పుడు వాటిని తక్షణమే పరిష్కరించేలా పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

# -మంచిర్యాల జిల్లా నేన్నల్ నూతన ఎమ్మార్పీఎస్ మండల కమిటీఎన్నిక.....

-పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు

ఈరోజు మంచిర్యాల జిల్లా, నెన్నెల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీని వేయడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా..

ఎమ్మార్పీఎస్ మంచిర్యాల జిల్లా ఇన్చార్జి,

-లింగంపల్లి శ్రీనివాస్ మాదిగ

గారు హాజరయ్యారు.

-ఈ యొక్క కార్యక్రమాన్ని మండల ఇన్చార్జి నాతరి శివ కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది నూతనంగా ఎన్నికైన ఎమ్మార్పీఎస్ నెన్నెల మండల కమిటీ: మండల అధ్యక్షులు: లింగంపల్లి రాజు మాదిగ,అధికార ప్రతినిధి: లింగంపల్లి పవన్ మాదిగ

ప్రధాన కార్యదర్శి: లేతకారి కుమార్ మాదిగ- రెండో ప్రధాన కార్యదర్శి: ఇప్ప వెంకటేష్ మాదిగఉపాధ్యక్షులు: లింగంపల్లి ప్రవీణ్ మాదిగ, లింగంపల్లి తిరుపతి మాదిగ, తైదల విశ్వనాథ్ మాదిగ కోశాధికారి: లింగంపల్లి పున్నం చందు మాదిగ....

ఈ సందర్భంగా లింగంపల్లి శ్రీనివాస్ మాదిగ గారు మాట్లాడుతూ, "పద్మశ్రీ డా. మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో అక్టోబర్ 07న ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జాతీయ కమిటీ సమావేశం జరగనుంది. కావున నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులు, కమిటీ సభ్యులు అందరూ తప్పనిసరిగా ఆ కార్యక్రమానికి హాజరు కావాలని, అదేవిధంగా భవిష్యత్తు ఉద్యమాలకు సిద్ధం కావాలని" పిలుపునిచ్చారు...... ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు:బి సుందిళ్ల మల్లేష్ మాదిగ (మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి), నాతరి శివ మాదిగ (మండల ఇన్చార్జి), మిట్టపల్లి మల్లయ్య మాదిగ (కో-ఇన్చార్జి), బెల్లంపల్లి మండల ఇన్చార్జిలు కృష్ణ, పెళ్లి రాయలింగు మాదిగ, బెల్లంపల్లి మండల అధ్యక్షులు బరిగెల రాజకుమార్ మాదిగ, మాజీ నెన్నెల మండల అధ్యక్షులు సమ్మయ్య మాదిగ, జనార్దన్ మాదిగ, లేతకారి మరియు మాదిగ తదితరులు పాల్గొన్నారు.......

# కేంద్ర ప్రభుత్వ పరిధిలోని పలు అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డిగారిని కలిసిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

**కేంద్రంతో మాట్లాడి వరంగల్‌కు నిధులు, కీలక సంస్థలు తీసుకురావాలని సీఎంకు విజ్ఞప్తి**

**కాకతీయ యూనివర్సిటీకి పీఎం-ఉషా నిధుల కోసం కేంద్రాన్ని కోరాలని అభ్యర్థన**

**వరంగల్ పురావస్తు మ్యూజియానికి కేంద్రం నుంచి రూ.10 కోట్లు మంజూరు చేయించాలని విజ్ఞప్తి**

**వరంగల్‌లో నైలిట్ కేంద్రం ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడాలని కోరిన ఎంపీ**

**సీఐటీడీ కేంద్రం ఏర్పాటుతో యువతకు ఆధునిక సాంకేతిక శిక్షణ అవకాశాలు**

**వరంగల్‌లో పూర్తిస్థాయి పాస్‌పోర్ట్ సేవా కేంద్రం కోసం కేంద్రాన్ని కోరాలని సీఎంకు విజ్ఞప్తి**

**వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య గారి విజ్ఞప్తి పట్ల సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు**

**వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**

వరంగల్ ప్రాంత అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి గారిని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కలిసి వినతిపత్రాలు అందజేశారు. కాకతీయ యూనివర్సిటీకి పీఎం-ఉషా నిధుల మంజూరు, వరంగల్ కోటలో పురావస్తు మ్యూజియం అభివృద్ధికి కేంద్ర నిధులు, వరంగల్‌లో నైలిట్ (ఎన్ఐఈఎల్ఐటీ), సీఐటీడీ (సిఐటిడి) కేంద్రాల ఏర్పాటు, పాస్‌పోర్ట్ సేవా కేంద్రం (పిఎస్కె) ఏర్పాటు అంశాలను ముఖ్యమంత్రికి ఎంపీ వివరించారు.

కాకతీయ యూనివర్సిటీకి పీఎం-ఉషా నిధులు:

కాకతీయ యూనివర్సిటీని మరింత అభివృద్ధి చేసేందుకు పీఎం-ఉషా పథకం కింద ప్రతిపాదించిన నిధులను కేంద్రం నుంచి త్వరగా మంజూరు చేసి విడుదలయ్యేలా చర్యలు తీసుకోవాలని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య కోరారు. విశ్వవిద్యాలయంలో విద్యా, పరిశోధన, మౌలిక వసతులను బలోపేతం చేయడంతో పాటు విద్యార్థులు, పరిశోధకులకు మెరుగైన అవకాశాలు కల్పించేందుకు ఈ నిధులు ఉపయోగపడతాయని తెలిపారు.

పురావస్తు మ్యూజియానికి రూ.10 కోట్లు:

వరంగల్ కోటలో పురావస్తు మ్యూజియం అభివృద్ధికి కేంద్ర సాంస్కృతిక శాఖ నుంచి రూ.10 కోట్లు మంజూరు చేయించేలా కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలని ముఖ్యమంత్రి గారిని ఎంపీ కోరారు. 1991లో ఏర్పాటు చేసిన ప్రస్తుత

మ్యూజియం భవనం శిథిలావస్థకు చేరిందని, కొత్త మ్యూజియం భవన నిర్మాణం 2023 మేలో పూర్తయినప్పటికీ కళాఖండాల తరలింపు, పరిరక్షణ, ప్రదర్శన వసతులు, భద్రత, వాతావరణ నియంత్రణ తదితర పనులు చేపట్టాల్సి ఉందని వివరించారు. 2026--31కు సంబంధించిన సవరించిన మ్యూజియం గ్రాంట్ పథకం మార్గదర్శకాలు వెలువడిన అనంతరం ప్రతిపాదన సమర్పించాల్సి ఉన్నందున, ఆ మేరకు కేంద్రంతో సమన్వయం చేయాలని కోరారు.

వరంగల్‌లో నైలిట్ కేంద్రం:

వరంగల్‌లో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఈఎల్ఐటీ) కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కోరారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో మాత్రమే ఉన్న ఈ సంస్థ కేంద్రం వరంగల్‌లో ఏర్పాటు చేస్తే వరంగల్‌తో పాటు పరిసర జిల్లాల విద్యార్థులు, నిరుద్యోగ యువతకు ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఏఐ, సైబర్ సెక్యూరిటీ, ఐఓటీ తదితర రంగాల్లో ప్రభుత్వ గుర్తింపు పొందిన శిక్షణ, ధ్రువపత్రాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.

సీఐటీడీ ఏర్పాటుకు విజ్ఞప్తి:

వరంగల్‌లో సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్ (సిఐటిడి) కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఎంపీ డా.కడియం కావ్య కోరారు. ఇంజినీరింగ్, ఐటీఐ, పాలిటెక్నిక్ విద్యార్థులు, నైపుణ్యం కలిగిన యువత, ఎంఎస్ఎంఈలకు ఇది ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. టూల్ అండ్ డై డిజైన్, సీఏడీ/సీఏఎం, సీఎన్‌సీ మిషనింగ్, మౌల్డ్ తయారీ, ప్రెసిషన్ ఇంజినీరింగ్, రోబోటిక్స్, ఆటోమేషన్, 3డీ ప్రింటింగ్ వంటి ఆధునిక సాంకేతిక రంగాల్లో శిక్షణ అందించడంతో పాటు స్థానిక పరిశ్రమలకు సాంకేతిక సహకారం లభిస్తుందని వివరించారు. కేంద్ర ఎంఎస్ఎంఈ శాఖతో సంప్రదించి ఈ ప్రతిపాదనను ముందుకు తీసుకెళ్లాలని కోరారు.

పాస్‌పోర్ట్ సేవా కేంద్రం ఏర్పాటు చేయాలి:

వరంగల్‌లో ప్రస్తుతం ఉన్న పోస్టాఫీస్ పాస్‌పోర్ట్ సేవా కేంద్రం (పిఓపిఎస్కె) స్థానంలో పూర్తిస్థాయి పాస్‌పోర్ట్ సేవా కేంద్రం (పిఎస్కె) ఏర్పాటు చేయాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తి చేశారు. 2017 మార్చి 29న ఏర్పాటు చేసిన పిఓపిఎస్కె ద్వారా ప్రాంత ప్రజలకు సేవలు అందుతున్నాయని, పాస్‌పోర్ట్ సేవలకు డిమాండ్ పెరుగుతోందని తెలిపారు. తత్కాల్ పాస్‌పోర్ట్ సేవల కోసం కరీంనగర్, సికింద్రాబాద్ వంటి ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుండటంతో ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. వరంగల్-హనుమకొండ-కాజీపేట త్రినగర ప్రాంతంతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ప్రజలకు ప్రయోజనం చేకూరేలా తగిన మౌలిక వసతులు, సిబ్బందితో పూర్తిస్థాయి పిఎస్కె ఏర్పాటు చేయాలని కేంద్ర విదేశాంగ శాఖతో మాట్లాడాలని ముఖ్యమంత్రిని ఎంపీ కోరారు.

వరంగల్ ప్రాంత విద్యార్థులు, యువత, పరిశోధకులు, ప్రజలకు మెరుగైన విద్య, నైపుణ్య, సాంకేతిక, కేంద్ర ప్రభుత్వ సేవలు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు కాకతీయుల చారిత్రక వారసత్వాన్ని పరిరక్షించే దిశగా ఈ అంశాలపై కేంద్ర సహకారం అందేలా రాష్ట్ర ప్రభుత్వం తరఫున చొరవ చూపాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కోరారు. అలాగే వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య గారితో పాటు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి గారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కలిసి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు.

ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య ప్రస్తావించిన అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఆయా ప్రతిపాదనలపై సంబంధిత శాఖలతో చర్చించి, కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేస్తూ త్వరలోనే అవసరమైన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య వెల్లడించారు.

# ఎమ్మెల్యే మందుల సామేలు శిష్యుడిగా ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు

## మోత్కూర్‌లో కాంగ్రెస్‌కు నాగార్జున రెడ్డి బలం

మోత్కూర్, సెప్టెంబర్ 25 ( అన్వేషణనేత్రం): పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బద్దం నాగార్జున రెడ్డి నియామకం చేయడం జరిగింది పార్టీ బలోపేతానికి చురుగ్గా కృషి చేస్తున్నారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు శిష్యుడిగా, ఆయన మార్గదర్శకత్వంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములవుతున్నారు. ప్రజా సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో ముందుంటున్నారు. పట్టణంలో కాంగ్రెస్ కార్యకర్తలను సమన్వయం చేస్తూ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నారు. ఎమ్మెల్యే మందుల సామేలు సూచనలు, ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ మోత్కూర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూర్చడమే లక్ష్యంగా నాగార్జున రెడ్డి ముందుకు సాగుతున్నారు.

# బిఆర్ అంబేద్కర్ అభయ హస్తం వెంటనే అమలు చేయాలి... ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు లికేదాసి మోహన్ మాదిగ...

సూర్యాపేట..

కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు ఇచ్చిన హామీ ప్రకారం దళితుల అభివృద్ధికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని వెంటనే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కేదాసి మోహన్ మాదిగ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ, ఉప కులాల సంక్షేమ పథకాల అమలుకై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు మేడి పాపయ్య మాదిగ ఆధ్వర్యంలో అక్టోబర్ నెలలో హైదరాబాదులో జరిగే మాదిగ మహా గర్జన సభను జయప్రదం చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు చెప్పిన విధంగా చేవెళ్ల డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలన్నారు. లేనిపక్షంలో ఇటీవల ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో దళితులను అవమానించేలా కల్లాపు చల్లిన సంఘటనకు నిరసనగా చేసిన ఉద్యమమే ఉద్యమమే కాంగ్రెస్కు తప్పదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల సందర్భంగా దళితుల అభివృద్ధి కోసం దళిత బంధు పథకం స్థానంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అభ్యాస పథకం ద్వారా దళితులకు 12 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందిస్తానని మాట ఇచ్చాడని అది నేటికీ అమలు చేయలేదని ఆరోపించారు. అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి మూడు ఎకరాల భూమిని ప్రభుత్వ స్థలాలలో ఇల్లు కట్టుకున్న ప్రతి దళిత కుటుంబానికి ఇంటి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్య హక్కు చట్టాన్ని అమలు చేస్తూ దళిత పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్యారంగంలో 25% సీట్లు కేటాయించాలన్నారు. పారిశుద్ధ్య కార్మికులను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 20000 అందజేయాలన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి దళితులు తగిన గుణపాఠం చెప్పి తీరుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ చింత బాబు మాదిగ, జాతీయ ఉపాధ్యక్షుడు కనుకు జానయ్య మాదిగ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావూరి విజయభాస్కర్, జాతీయ ప్రధాన కార్యదర్శి మరికంటి అంబేద్కర్ మాదిగ,

# ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు గౌరవ శ్రీ మేడి పాపన్న మాదిగ గారి ఆదేశాల మేరకు

ఆదేశానుసారం రాష్ట్ర అధ్యక్షులు కేదాస్ మోహన్ మాదిగ అన్నగారి పిలుపు మేరకు ఈరోజు యాదాద్రి భువనగిరి జిల్లాలో వీ౹ూా బలోపేతం కోసం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కూరేళ్ల రమేష్ మాదిగ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్ మాదిగ అధ్యక్షతన మోటకొండూర్ మండలంలో కరపత్ర ఆవిష్కరణ చేయడం జరిగింది అంబేద్కర్ అభయస్తం పథకాన్ని అమలు పరచడానికి మరియు ఎస్సీల అసైన్డ్ భూములను పట్టా భూములుగా మార్చాలని అలాగే అర్హులైన మాదిగలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని పాలక ప్రభుత్వంపై ఒత్తిడికై అక్టోబర్ 5 వ తేదీన అడ్డగూడ నుండి భువనగిరి వరకు జరుగు బైకు ర్యాలీని జయప్రదం చేయాలని ఈరోజు మోటకొండూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కరపత్ర ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి బైరపాక నాగరాజు మాదిగ రాష్ట్ర కార్యదర్శి సంఘీ స్వామి, మాదిగ యువసేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ క్యాసగల్ల రమేష్, మాదిగ, రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి వెంకట్ మాదిగ ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం మహేందర్, జిల్లా గౌరవ అధ్యక్షులు పోలేపాక బిక్షపతి,జిల్లా ఉపాధ్యక్షులు బోట్ల అనిల్ ,జిల్లా ఉపాధ్యక్షులు వెల్మజాల యాదయ్య జిల్లా ఉపాధ్యక్షులు,కలకుంట్ల రమేష్ ,మాదిగ జిల్లా ఉపాధ్యక్షులు బైరపాక సురేష్ మాదిగా జిల్లా కార్యదర్శి వంగపల్లి చిరంజీవి,ఆలేరు మండల ఒత్తిడి కైఅధ్యక్షులు ముద్దేపాక కృష్ణ, ఆత్మకూరు మండల అధ్యక్షుడు కూరేళ్ల మచ్చగిరి,భువనగిరి మండల అధ్యక్షులు ఇటికాల బాలరాజు, బోగారం మురళి, మండల, జేరిపోతుల గిరి, దత్తారం నరేష్, గంధమల్ల చంద్రయ్య, కొల్లూరి మధు,

వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆయుబ్ వీణ గారి కూతురు ఎంగేజ్మెంట్ ఫంక్షన్ కార్యక్రమానికి వెళ్లి ఆశీర్వదించిన ఐజజ కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ గారు , ౹ాజ డిపార్ట్మెంట్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ గారు , కరేటే ప్రభాకర్ గారు , ఆరెల్లి రవి గారు, కమలుద్దీన్ మరి ఇతరుల గార్లతో వెళ్లి ఆశీర్వదించిన మీ శ్రేయోభిలాషి..... తోట హరీష్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు , ఉద్యమకారుల సంఘం తెలంగాణ రాష్ట్ర కో చైర్మన్ ,ఎదీ+ఖీఖీ స్టేట్ జాయింట్ సెక్రెటరీ

# బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢసానుభూతినితెలియజేసిన ఎరుకల సంఘాల నాయకులు

తెలంగాణ ఎరుకల సంఘాల నాయకులు

ఈ రోజు (25/09/2026) ఉదయం హైదరాబాదులోని ౹ా.దీ. నగర్ నియోజకవర్గ పరిధి వనస్థలిపురం లో జనగామ జిల్లాకు చెందిన కూరకుల యల్లయ్య ,జయమ్మ ల కుటుంబము చాలా ఏళ్లుగా బ్రతుకుదెరువు కోసం వచ్చి చిన్న చిన్న పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.యెల్లయ్య చనిపోయిన వారి కుమారుడు రమేష్ 24 కూతురు తో కలిసి జీవితాన్ని ఇక్కడే కొనసాగిస్తూ కూతురు పెళ్లి చేసింది. కుమారుడు రమేష్ జోమాటలో పనిచేస్తూ మొన్న ఈ మధ్యనే ఏమి జరిగిందో తెలియదు కానీ ఇంట్లోనే ఎవ్వరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు అని కన్నతల్లి చెబుతున్నది .నా కొడుకు చావుకు ఎవ్వరూ కారణం కాదని చెబుతోంది. దయచేసి ఎవ్వరూ కూడా దీన్ని రాజకీయం చేయవద్దని కోరుతూ వేడు కొంటున్నది.

ఇంత మంది ఎరుకల కులసంఘాల నాయకులు ఈ ప్రాంతంలో ఉన్నప్పటికీ బాధితులు, బాధిత కుటుంబ సభ్యులు ఎవ్వరూ కూడా మా కుటుంబానికి న్యాయం చేయాలని కానీ, అండగా ఉండాలని కానీ మీరు ఎందుకు అడగడం లేదుఅని అడిగితే, ఎవ్వరూ కూడా మా బాబు చనిపోయిన విషయంలో పట్టించుకోవలసిన అవసరం లేదని కన్నతల్లి చెబుతున్నారు .

ఎరుకల సంఘాల నాయకులు మాట్లాడుతూ ఏదైనా మా నుంచి సహాయ సహకారాలు కావాలంటే చెప్పండి అని అడుగగా ఆర్థికంగా చేయాలని కోరింది. అప్పుడు అందరం కలిసి 50 కిలోల బియ్యం కండెల వెంకటేష్, కోనేటి నర్సింహ మరి కొందరు నాయకులు డబ్బులు ఇచ్చి ఆదుకుంటామని ధైర్యం చెప్పి రావడం జరిగింది.

ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ ఎరుకల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పొన్నకల్ ఎలుసరి కృష్ణయ్య ఏకలవ్య టైగర్స్ హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుడ్డ సత్యనారాయణ గారు, ఎరుకల కులవృత్తుల సంఘం జాతీయ అధ్యక్షులు కండెల వెంకటేశ్వర్లు, ఆదివాసీ ఎరుకల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నర్సింహా, మన్సూరబాదు ఏకలవ్య కాలనీ వ్యవస్థాపక సీనియర్ నాయకుడు వనం గంగయ్య, ఆదివాసీ ఎరుకల సంఘం నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాయపురం వెంకటేశ్వర్లుతాయ్స్ ఎల్బీనగర్ అధ్యక్షుడు , ఉంౘ్రాతి రవి, మహబూబాద్ అధ్యక్షుడు మాదిగాని నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్లో బీసీ బిల్లు పెట్టి బీసీలకు ఎన్నికల్లో అధిక శాతం సీట్లు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్

తరతరాలుగా బీసీలకు అన్యాయం జరుగుతుందని బీసీలు హక్కులను అమలు పరచడం లేదని బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా వారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను పార్లమెంట్లో బీసీ బిల్లు పెట్టి బీసీలకు అధిక శాతం రాబోవు ఎన్నికల్లో సీట్లు కేటాయించాలని అన్నారు. ఈ క్రమంలో రాష్ట్ర మంత్రులు కేంద్ర మంత్రులు ముందుకు రావాలని బీసీల పట్ల నిబద్ధత చూపించాలని బీసీలకు జరుగుతున్న అన్యాయాలకు న్యాయం చేయాలని అన్నారు. దేశంలో అధిక శాతం బీసీ జనాభా ఉన్నందున బీసీలకు అధిక శాతం సీట్లు కేటాయిస్తే బీసీలకు న్యాయం జరుగుతుందని అన్నారు. కష్టం ఒకడిది పెత్తనం ఇంకొకడిది అన్నట్లు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు పరిపాలిస్తున్నాయి. బీసీ బిడ్డల ఇళ్లల్లోకి చొరబడి చూడండి బిసి బిడ్డల అష్ట కష్టాలేంటో మీ కళ్లారా చూడవచ్చు. ఇకపై బీసీలకు అన్యాయం జరిగితే సహించేది లేదని అన్నారు. ఓట్ల కోసం అయితే బీసీ ప్రజలు ఉన్నారు కానీ అర్హత ఉన్న పరిపాలన కోసం బీసీ నాయకులు లేరు. మా నాయకత్వం మాకు కావాలి మా హక్కులు మేము సాధించుకోవాలి. మా బీసీ ప్రజలకు న్యాయం జరగాలి. కావున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ బిల్లు పెట్టి జనాభా ప్రాతిపదికను 50 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేయడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల బీసీ పాల్గొన్నారు

# పెద్దగోపతి సబ్‌స్టేషన్‌ను సందర్శించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్

## రూ.4 కోట్లతో 800 కిలోవాట్ల సోలార్ ప్లాంట్ నిర్మాణం -- ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్

పెద్దగోపతి: వైరా నియోజకవర్గంలోని పెద్దగోపతి సబ్‌స్టేషన్‌ను గౌరవ ఎమ్మెల్యే శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ గారు, ఖమ్మం జిల్లా స్తంభాద్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గారు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా సబ్‌స్టేషన్ పరిధిలో జరుగుతున్న విద్యుత్ సంబంధిత అభివృద్ధి పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా గౌరవ వైరా నియోజకవర్గ శాసనసభ సభ్యులు శ్రీ మాళోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పునరుత్పాదక ఇంధన వనరులను ప్రోత్సహిస్తూ సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. అందులో భాగంగా పెద్దగోపతి గ్రామంలో విద్యుత్ శాఖ సహకారంతో సుమారు రూ.4 కోట్ల వ్యయంతో 800 కిలోవాట్ల సామర్థ్యం కలిగిన సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.సుమారు 6 ఎకరాల ప్రభుత్వ స్థలంలో ఈ సోలార్ ప్లాంట్‌ను నిర్మిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్లాంట్ ద్వారా సౌర విద్యుత్‌ను ఉత్పత్తి చేసి విద్యుత్ అవసరాలను తీర్చేందుకు దోహదపడటంతో పాటు పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని పెంచే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణతో పాటు స్వచ్ఛమైన ఇంధన వనరుల వినియోగాన్ని ప్రోత్సహిస్తోందని, భవిష్యత్‌లో సోలార్ విద్యుత్‌కు మరింత ప్రాధాన్యత పెరగనుందని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అన్నారు. పెద్దగోపతిలో ఏర్పాటు చేస్తున్న సోలార్ ప్లాంట్ స్థానికంగా విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడంలో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.ప్రభుత్వ భూమిని ప్రజా ప్రయోజనాలకు వినియోగిస్తూ పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తికి చర్యలు చేపట్టడం అభినందనీయమని సుడా చైర్మన్ శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. సోలార్ ప్లాంట్ నిర్మాణ పనులను సంబంధిత అధికారులు సమన్వయంతో త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అనంతరం విద్యుత్ శాఖ డి ఈ రమేష్ , ౹ాజు భరత్ లను గ్రామంలో ఉన్న స్తంభాలను విద్యుత్ మరమ్మత్తులను త్వరితగతన పూర్తిచేయాలని ఆదేశించారు... ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు గోపవరం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ వడ్డే నారాయణరావు , మండల కాంగ్రెస్ అధ్యక్షులు సవళ్ళ నాగేశ్వరరావు , జిల్లా కాంగ్రెస్ నాయకులు సూరంపల్లి రామారావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి పమ్మి అశోక్, ఎలనాటి మురళి, పెద్దగోపతి మాజీ సర్పంచ్లు నల్లమోతు భద్రయ్య , తడకమళ్ళ దానేలు, పిఏసీఎస్ మాజీ అధ్యక్షుడు తాళ్లూరు పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు...

# వివిధ గణేష్ మండపాల్లో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రోహిత్ రావు

## కోమటూర్ చెరువు వద్ద వినాయక నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

మెదక్, సెప్టెంబర్ 25: మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు శుక్రవారం నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయా గణేష్ మండపాల వద్ద నిర్వాహకులు, భక్తులతో ఎమ్మెల్యే రోహిత్ రావు మాట్లాడారు. వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. ప్రజలకు శాంతి, సుఖసంతోషాలు, సిరిసంపదలు కలగాలని వినాయకుడిని ప్రార్థించారు.

అనంతరం ఎమ్మెల్యే రోహిత్ రావు కోమటూర్ చెరువు వద్దకు చేరుకుని వినాయక నిమజ్జన కార్యక్రమాల కోసం చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించారు. నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు, నిర్వాహకులు చేపట్టిన ఏర్పాట్లపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

నిమజ్జన ప్రాంతంలో భక్తుల రాకపోకలు, జనసందోహం నియంత్రణ, విద్యుత్ దీపాల ఏర్పాటు, పారిశుద్ధ్యం, భద్రతా చర్యలు, నిమజ్జన ప్రాంతం వద్ద అవసరమైన సౌకర్యాలు తదితర అంశాలను ఎమ్మెల్యే పరిశీలించారు.

వినాయక నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా జరిగేలా అధికారులు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు, వాలంటీర్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. భక్తుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు నిమజ్జన ప్రాంతంలో పరిశుభ్రతను కాపాడాలని పేర్కొన్నారు.

ప్రజలు, భక్తులు ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొంటూ శాంతియుత వాతావరణంలో వినాయక నిమజ్జన కార్యక్రమాలను నిర్వహించాలని ఎమ్మెల్యే రోహిత్ రావు ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, నాయకులు, పాల్గొన్నారు.

# బోడుప్పల్‌లో భక్తిశ్రద్ధలతో గణేష్ ఉత్సవాలు

## పలు మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్

బోడుప్పల్‌లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బోడుప్పల్‌లోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ సందర్శించారు.ఈ సందర్భంగా వివిధ గణేష్ మండపాల్లో కొలువుదీరిన విఘ్నేశ్వరుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణనాథుడికి పుష్పాలు సమర్పించి, భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, బోడుప్పల్ ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలని స్వామివారిని ప్రార్థించారు.ఈ కార్యక్రమాల్లో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువత, స్థానిక ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



అన్వేషణనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గొల్ల రమేష్
తెలుగు దినపత్రిక

ఆట

# హైదరాబాద్ రంజీ జట్టు కెప్టెన్‌గా సిరాజ్

రంజీ ట్రోఫీ కొత్త సీజన్‌కు హైదరాబాద్ జట్టు కొత్త ఉత్సాహంతో సిద్ధమవుతోంది. భారత స్టార్ పేసర్ మహ్మద్ సిరాజ్‌కు జట్టు పగ్గాలు అప్పగించింది హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ). 2026–27 సీజన్‌లో హైదరాబాద్‌కు సిరాజ్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. చామా మిలింద్‌ను వైస్ కెప్టెన్‌గా ఎంపిక చేశారు. అక్టోబర్ 11 నుంచి రంజీ ట్రోఫీ ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్‌లో త్రిపురతో హైదరాబాద్ తలపడనుంది. హైదరాబాద్ ఎలైట్ గ్రూప్–బిలో ఉంది. సౌరాష్ట్ర, కర్ణాటక, పంజాబ్, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, అసోం, త్రిపుర ఈ గ్రూపులో ఉన్నాయి. ఇటీవల శ్రీలంక పర్యటనలో సిరాజ్ ఆశించిన స్థాయిలో వేగం చూపలేకపోయాడు. సాధారణంగా గంటకు 140 కిలోమీటర్లకు పైగా వేగంతో బంతులు వేసే అతడు.. అక్కడ 120 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేశాడు. రెండు మ్యాచ్‌ల్లో 44 ఓవర్లు వేసి నాలుగు వికెట్లు తీసుకున్నాడు. రెండు నెలల విరామం తర్వాత నేరుగా మ్యాచ్ ఆడటంతో తన బౌలింగ్ లయ దెబ్బతిన్నట్లు సిరాజ్ తెలిపాడు. రన్‌అప్‌లో అడుగులు సరిగ్గా పడకపోవడంతో వేగం తగ్గిందని చెప్పాడు. దులీప్ ట్రోఫీ ఫైనల్లో మాత్రం సిరాజ్ తిరిగి లయ అందుకున్నాడు. శ్రీలంక నుంచి వచ్చిన కొన్నిరోజులకే చెన్నై మ్యాచ్ ఆడినా.. దేశం తరఫున ఆడేటప్పుడు సాకులు చెప్పకూడదని స్పష్టం చేశాడు. జట్టు కోసం పూర్తి స్థాయిలో కష్టపడటమే తనకు ముఖ్యమని చెప్పాడు. ఇప్పుడు హైదరాబాద్ కెప్టెన్‌గా సిరాజ్ ముందు మరో సవాలు ఉంది. నాయకత్వంతో పాటు బంతితోనూ సత్తా చాటేందుకు అతడికి రంజీ సీజన్ మంచి అవకాశం కానుంది.



# ట్రావిస్ హెడ్‌కు అలన్ బోర్డర్ మెడల్

ఆస్ట్రేలియా విధ్వంసకర ఓపెనర్ ట్రావిస్ హెడ్‌కు ప్రతిష్టాత్మక అవార్డ్ వరించింది. ఆస్ట్రేలియా అత్యున్నత పరుస్కారమైన అలన్ బోర్డర్ మెడల్‌ను వరుసగా రెండో ఏడాది కూడా ట్రావిస్ హెడ్ కైవసం చేసుకున్నాడు. బ్రిస్బేన్ వేదికగా జరిగిన క్రికెట్ ఆస్ట్రేలియా అవార్డుల కార్యక్రమంలో దిగ్గజ కెప్టెన్ అలన్ బోర్డర్ చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని ఈ సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆటగాడు అందుకున్నాడు. దాంతో వరుసగా రెండో ఏడాది అలెన్ బోర్డర్ మెడల్ అందుకున్న ఐదో ఆసీస్ ప్లేయర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో ఆస్ట్రేలియా దిగ్గజ ఆటగాళ్లు అయిన రికీ పాంటింగ్, మైఖేల్ క్లార్క్, డేవిడ్ వార్నర్, షేన్ వాట్సన్ సరసన చేరాడు. ఈ ప్రతిష్టాత్మక అవార్డు కోసం జరిగిన ఓటింగ్‌లో ట్రావిస్ హెడ్ కేవలం ఒక్క ఓటు తేడాతో గెలుపొందడం గమనార్హం. తన సహచర ఆటగాడు, ఆస్ట్రేలియా వికెట్ కీపర్ బ్యాటర్ అలెక్స్ క్యారీ 152 ఓట్లతో రెండో స్థానంలో నిలిచి తృటిలో ఈ ప్రతిష్టాత్మక అవార్డును కోల్పోయాడు. ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్ 150 ఓట్లతో మూడో స్థానంలో నిలిచాడు. 2025 జనవరి 29 నుంచి 2026 జనవరి 8 వరకు ఉన్న ఓటింగ్ వ్యవధిలో ట్రావిస్ హెడ్ అద్భుత ప్రదర్శన కనబరిచాడు. గతేడాది ఆస్ట్రేలియా తరఫున మూడు ఫార్మాట్లలో 30 మ్యాచ్‌లు ఆడిన ట్రావిస్ హెడ్.. 1,437 పరుగులు సాధించి ఆసీస్ తరఫున టాప్ రన్ స్కోరర్‌గా నిలిచాడు. ముఖ్యంగా యాషెస్ సిరీస్‌లో మూడు సెంచరీలతో ఆసీస్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఇదే కార్యక్రమంలో షేన్ వాట్సన్ టెస్ట్ ప్లేయర్ ఆఫ్ ది ఇయర్‌గా మిచెల్ స్టార్క్, వన్డే ప్లేయర్ ఆఫ్ ది ఇయర్‌గా మిచెల్ మార్ష్, టీ20 ప్లేయర్ ఆఫ్ ది ఇయర్‌గా టిమ్ డేవిడ్ అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ట్రావిస్ హెడ్.. అలన్ బోర్డర్ సమక్షంలో వరుసగా రెండోసారి ఈ మెడల్ అందుకోవడం సంతోషంగా ఉందని చెప్పాడు. ఇది తనకు దక్కిన గొప్ప గౌరవమని పేర్కొన్నాడు. అప్‌కమింగ్ బోర్డర్–గవాస్కర్ ట్రోఫీ, వన్డే ప్రపంచకప్‌లపైనే తన పూర్తి దృష్టి ఉందని స్పష్టం చేశాడు.

అన్వేషణనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గొల్ల రమేష్
తెలుగు దినపత్రిక



సినిమా
CINEMA



# రామ్ పోతినేని మూవీ రెండో షెడ్యూల్ పూర్తి

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని ప్రతిష్మాత్మకంగా తెరకెక్కిస్తున్న చఖీంఖూ23 చిత్రం గ్రాండ్ స్కేల్‌లో రూపొందుతోంది. తాజాగా ఈ సినిమా రెండో షెడ్యూల్‌ను పూర్తి చేసుకుంది. రామ్ పోతినేని తొలిసారి దర్శకత్వ బాధ్యతలు చేపడుతున్న ఈ సినిమాతో తన ప్రత్యేకమైన విజన్‌ను తెరపై ఆవిష్కరించనున్నారు. రాపో సినిమాటిక్స్ బ్యానర్‌పై కృష్ణ పోతినేని ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రామ్ పోతినేనికి జోడీగా సంయుక్త కథానాయికగా నటిస్తున్నారు. తాజా షెడ్యూల్‌లో భాగంగా భారీ స్థాయిలో హై–ఇంటెన్సిటీ నైట్ యాక్షన్ సీక్వెన్స్‌ను చిత్రీకరించారు. ఏకంగా ఒక కిలోమీటర్ మేర విస్తరించిన భారీ స్ట్రెచ్‌లో ఈ యాక్షన్ సీక్వెన్స్‌ను తెరకెక్కించారు. ఆ మొత్తం ప్రాంతాన్ని లైట్స్‌తో నింపి, సినిమా ప్రత్యేకమైన నియో–నోయిర్ వరల్డ్‌కు సరిగ్గా సరిపోయేలా అద్భుతమైన విజువల్ క్యాన్వాస్‌ను క్రియేట్ చేశారు. ఈ భారీ సెటప్‌కు సంబంధించిన ఫ్లైట్ వ్యూ చూస్తేనే సీక్వెన్స్‌ను ఎంత గ్రాండ్‌గా మౌంట్ చేశారో అర్థమవుతోంది. యాక్షన్ కొరియోగ్రాఫర్ కెవిన్ మాస్టర్ ఈ ఇంటెన్స్ యాక్షన్ సీక్వెన్స్‌ను డిజైన్ చేయగా, నేషనల్ అవార్డ్ విన్నింగ్ సినిమాటోగ్రాఫర్ తిరునావుక్కరసు (తిరు) ఈ విజువల్స్‌ను చిత్రీకరించారు. రామ్ పోతినేని ఊహించిన ప్రత్యేకమైన విజన్‌కు అనుగుణంగా సినిమాకు డిఫరెంట్ విజువల్ టెక్స్చర్‌ను అందిస్తున్నారు. ఈ చిత్రానికి స్ట్రాంగ్ టెక్నికల్ టీమ్ పనిచేస్తోంది. సామ్ సీఎస్ సంగీతం అందిస్తుండగా, ఏఎస్ ప్రకాష్ ప్రొడక్షన్ డిజైనర్‌గా వ్యవహరిస్తున్నారు. రెండో షెడ్యూల్ పూర్తవడంతో పాటు, ఇప్పటివరకు చూడని విజువల్ స్పెక్టాకిల్‌ను ప్రేక్షకులకు అందిస్తామని మేకర్స్ హామీతో చఖీంఖూ23పై క్యూరియాసిటీ మరింత పెరుగుతోంది. భారీ విజువల్ స్కేల్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమాతో రామ్ పోతినేని ఒక ప్రత్యేకమైన నియో–నోయిర్ సైకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. నటీనటులు రామ్ పోతినేని, సంయుక్త

# నెగెటివ్ టాక్‌ను దాటేసిన 'ది ప్యారడైజ్'.. నాని కెరీర్‌లోనే బిగ్గెస్ట్ ఓపెనింగ్!

నేచురల్ స్టార్ నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో తెరకెక్కిన 'ది ప్యారడైజ్' ఎట్టకేలకు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. 'దసరా' తర్వాత వీరిద్దరి కలయికలో వచ్చిన ఈ సినిమా సెప్టెంబర్ 24న ప్రపంచవ్యాప్తంగా విడుదలైంది. కయాదు లోహర్ హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రంలో నాని పూర్తిగా కొత్త తరహా పాత్రలో కనిపించారు. విడుదలకు ముందు భారీ అంచనాలు నెలకొన్న ఈ సినిమాకు తొలి రోజు మిశ్రమ స్పందనలు వచ్చినప్పటికీ.. బాక్సాఫీస్ దగ్గర మాత్రం ఓపెనింగ్ వసూళ్లు గట్టిగానే నమోదైనట్లు ట్రేడ్ వర్గాల గణాంకాలు చెబుతున్నాయి. సెప్టెంబర్ 23న నిర్వహించిన ప్రత్యేక ప్రీమియర్ షోలతో పాటు సెప్టెంబర్ 24న జరిగిన రెగ్యులర్ షోల కలెక్షన్లను కలిపి చూస్తే 'ది ప్యారడైజ్' నాని కెరీర్‌లోనే అత్యధిక తొలి రోజు వసూళ్లు సాధించిన సినిమాగా నిలిచినట్లు సమాచారం. ముఖ్యంగా ఏ సర్టిఫికేట్ ఉన్నప్పటికీ ప్రేక్షకుల నుంచి వచ్చిన స్పందన, భారీ స్థాయిలో జరిగిన అడ్వాన్స్ బుకింగ్స్ సినిమాకు మంచి ప్రారంభాన్ని అందించాయి. ట్రేడ్ వర్గాల నివేదికల ప్రకారం.. తొలి రోజు భారతీయ బాక్సాఫీస్ వద్ద 'ది ప్యారడైజ్' సుమారు రూ. 34.51 కోట్ల నెట్ వసూళ్లు సాధించినట్లు తెలుస్తోంది.

# ఖైరతాబాద్ గణపతికి పూజలు చేసిన వేదవ్యాస్ సినిమా టీమ్

మాజీ శాసనసభ్యుడు కె.పి.ఆర్.ఐ.టి విధ్యాసంస్థల అధినేత కొమ్మూరి ప్రతాప్ రెడ్డి నిర్మాతగా సాయిప్రగతి ఆర్ట్స్ పతాకంపై బహుముఖ ప్రజ్ఞాశాలి యస్వీ కృష్ణారెడ్డి దర్శకత్వంలో కె. అచ్చిరెడ్డి సమర్పకులుగా 'వేదవ్యాస్' సినిమాను నిర్మిస్తున్న సంగతి తెలిసిందే . వినాయక చవితి పండగ అనగానే ఖైరతాబాద్ మహా గణపతి విగ్రహం గుర్తుకువస్తుంది ఎవరికైనా. ఆ గణపతిని దర్శించుకోవటానికి భక్తులు పోటీపడతారు. అందుకే ఆ మహా గణపతిని దర్శించుకుని పూజలు చేసి ఆ గణపతి ఆశీస్సులు అందుకున్నారు 'వేదవ్యాస్' సినిమా యూనిట్ నిర్మాత కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, దర్శకుడు యస్వీ కృష్ణారెడ్డి, ప్రముఖ నిర్మాత కె.అచ్చిరెడ్డి, హీరో పిడుగు విశ్వనాథ్‌లు. దర్శనానంతరం నిర్మాత ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ? ' మా వేదవ్యాస్ సినిమా టీమందరం మహా గణపతిని దర్శించుకుని పూజించటం ఎంతో ఆనందంగా ఉంది. దర్శకుడు కృష్ణారెడ్డి గారు సినిమాని ఎంతో గొప్పగా తెరకెక్కించారు. అతి త్వరలో ప్రేక్షకుల ముందుకు వస్తాం అంటూ ఖైరతాబాద్ వినాయకుని మండప నిర్వాహకులకు చెక్కును అందించారాయన".

దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ?" వేదవ్యాస్ సినిమా టీమ్‌తో వచ్చి గణేష్‌ను దర్శించుకున్నాం. ప్రజలందరికి ఆయన ఆశీస్సులు నిండుగా ఉండాలని కోరుకుంటున్నా" అన్నారు. చిత్ర సమర్పకులు అచ్చిరెడ్డి మాట్లాడుతూ?" మా సినిమా అద్భుతంగా రూపుదిద్దుకుంది. కృష్ణారెడ్డి గారు ఇప్పుడున్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని సినిమాని తెరకెక్కించారు. ప్రతి ప్రేక్షకునికి ఈ సినిమా నచ్చుతుంది. ఆ గణేశ్‌ని ఆశీస్సులు అందరికి ఉండాలని కోరుకుంటున్నా" అన్నారు. హీరో పిడుగు విశ్వనాథ్ మాట్లాడుతూ?" ఈ జనరేషన్ జెన్ జీకి కూడా నచ్చే అంశాలతో తెరకెక్కించిన చిత్రం 'వేదవ్యాస్'. ఏఐ జనరేషన్లో కూడా వేదాలు , మన సంస్కృతి గురించిన బ్యాక్‌గ్రౌండ్‌లో కథ ఉంటుంది. ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సుల వల్లే నాకు ఇంతమంచి సినిమా ఇంత పెద్ద దర్శకునితో చేసే అవకాశం మొదటి సినిమాతోనే వచ్చింది.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434